విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

మంగళవారం 13 ఆగస్టు 2024 8 పేజీలు

పెట్టుబడి సాయం రూ.20 వేలు ఇవ్వాలి

జంగాల అజయ్‌కుమార్ డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వాగ్దానం చేసిన పెట్టుబడి సాయం రూ.20 వేలు తక్షణమే అందించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం రైతాంగం నష్టాల ఊబిలో కూరుకుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చిన తరువాత కూడా గిట్టుబాటు ధర లేక నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. వ్యవసాయం అంటేనే భయపడుతున్న రోజుల్లో నేటికి కూడా వ్యవసాయాన్ని నమ్ముకొని ప్రజలకు తిండి గింజలు అందిస్తున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి సాయం వాగ్దానాన్ని తక్షణమే అమలు జరపాలని కోరారు. ఆశాజనక వర్షాల నేపథ్యంలో వివిధ పంటలు వేసిన, వేస్తున్న రైతాంగానికి రూ.20 వేలు వెంటనే అందించి పెట్టుబడి భారం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

పెరిగిన వరిసాగు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఈ ఖరీఫ్ సీజన్‌లోనూ కృష్ణాడెల్టాలోని రైతులు అత్యధికంగా వరి సాగుకే మొగ్గు చూపుతున్నారు. వాతావరణం అనుకూలించడంతో జూలై నెల ఆఖరుకు గత ఏడాదికన్నా వరి విస్తీర్ణం 9.285 హెక్టార్లు పెరిగింది. మార్కెటింగ్ ఒడిదుడుకులతో, ఇతర పంటల సాగుకు రైతులు వెనుకంజ వేస్తున్నారు. అయితే పంటల సాగుకు సంబంధించి ఈ ఏడాది ఈక్రాప్ నమోదులో జాప్యం జరుగుతోందని రైతులు చెబుతున్నారు. కృష్ణాజిల్లా డెల్టా ప్రాంతంలోని అత్యధిక విస్తీర్ణంలో వరి మినహా ఇతర పంటలు సాగు చేసే అవకాశం ఉండదు. దీనికి తోడు ఇతర పంటలను ప్రకటించిన కనీస మద్దతు ధరకు సేకరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చెరకు సాగు గిట్టుబాటు అవ్వదనే పరిస్థితి నెలకొంది. దీంతో ఇప్పటికే చాలా ప్రాంతాల్లో చెరకు సాగును మానుకున్నారు. ఈ నేపథ్యంలో వరిసాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో 1,65,789 హెక్టార్లల్లో ఖరీఫ్ వరి సాగుతుంది అని వ్యవసాయశాఖ అంచనా. గత ఏడాది జూలై నెల ఆఖరుకు 89,104 హెక్టార్లలో వరి సాగుచేయగా, ఈ సీజన్‌లో సాగు విస్తీర్ణం పెరిగింది. 98,390 హెక్టార్లలో వరిసాగు పూర్తయింది. కోడూరు, నాగాయలంక, అవనిగడ్డ తదితర మండలాల్లోని కాల్వల శివారు ప్రాంతాల్లో ఆగస్టు, సెప్టెంబరు మొదటి వారానికి నాట్లు పూర్తవుతాయి. ఈ నేపథ్యంలో వరి సాధారణ విస్తీర్ణానికి మించి సాగు అవుతుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో పంటలు వరదలు, తుఫానులు బారిన పడుతున్నాయి. నష్టపోయిన పంటలకు పరిహారం, భీమా చెల్లింపులకు, పంటల సేకరణకు ఈ క్రాప్ నమోదును, ఆ తర్వాత ఐకెవైసిలను ప్రభుత్వాలు ప్రామాణికంగా తీసుకుంటున్నాయి. క్షేత్రస్థాయిలో పంటసాగు పూర్తయిన వెంటనే నగదు రైతు పంట వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేయాలి. అయితే ప్రభుత్వాలు ఈ క్రాప్ నమోదును ఆలస్యం చేస్తున్నాయి. జూన్ నెలాఖరు నుంచి వరినాట్లు మొదలవ్వగా ఆగస్టులో ఈ క్రాప్ నమోదు ప్రారంభించారు. ఈ క్రమంలో సాగు మొదలైన పంటలకు సంబంధించి వెంటనే ఈ క్రాప్ నమోదును చేపట్టాలని రైతులు కోరుతున్నారు.గత ఏడాదిలో కృష్ణాలో ఖరీఫ్ పంట వరి సాగు విస్తీర్ణం జూలై ఆఖరుకు 98,390 హెక్టార్లలో సాగవ్వగా, ఈ ఏడాది 9,286 హెక్టార్లలో అధికార వరిసాగు జరిగింది.

తెనాలిలో ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవం సందర్భంగా తెనాలి పట్టణంలో సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. సభ ప్రారంభంలో ఏఐఎస్ఎఫ్ జెండాను కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేశ్ ఎగురవేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సంఘటితంగా ఉండి ఏఐఎస్ఎఫ్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యా పరిరక్షణకై విద్యార్థులు పోరాటాలు కొనసాగించాలని చెప్పారు. సామ్యవాద సమాజస్థాపన కోసం అవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ అన్నారు. స్వాతంత్ర్యం మా జన్మహక్కని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పాత్రికేలోనే పిడికి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించింది. నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు -మిగతా 2 లో ...

విద్యార్థి ఉద్యమ పోరాట దీపిక ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-విజయవాడ: సమరశీల విద్యార్థి ఉద్యమాల పోరాట దీపిక అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అని మాజీ విద్యార్థి నాయకులు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ తెలిపారు. ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హనుమాన్ పేట దాసరి భవన్ వద్ద ఏఐఎస్ఎఫ్ పథకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో విద్యార్థులను భాగస్వామ్యంచేసి అశేష త్యాగాలతో, 8 దశాబ్దాల సుదీర్ఘ చారిత్రక నేపథ్యం కలిగిన ఏకైక విద్యార్థి సంఘంగా ఏఐఎస్ఎఫ్ ఘనకీర్తి గడిరచిందన్నారు. నిరుద్యోగాన్ని రూపుమాపడానికి విశాఖఉక్కు ఆంధ్రులహక్కు అంటూ విశాఖ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం దేశంలో -మిగతా 2 లో ...

ప్యాసింజర్ రైలుకు పెదకూరపాడులో హాల్ట్ ఏర్పాటుకు సంతకాల సేకరణ

విశాలాంధ్ర-అమరావతి: రేపల్లె నుండి సికింద్రాబాద్ వెళ్లే ప్యాసింజర్ రైలుకు పెదకూరపాడులో హాల్ట్ కల్పించాలని అరసం రాష్ట్ర కార్యదర్శి కె.శరచ్చంద్ర జ్యోతి శ్రీ, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. సోమవారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని అత్తలూరు, లింగాపురం, అమరావతిలో ఉద్యమంలా సంతకాల కార్యక్రమం నిర్వహించారు. దీనికి సామాన్య ప్రజల నుండి వ్యాపారులు దాకా, కార్మికుల నుండి కర్షకులు దాకా, ప్రైవేటు ఉద్యోగుల నుండి ప్రభుత్వ ఉద్యోగుల దాకా పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపల్లె సికింద్రాబాద్ ప్యాసింజర్ రైలు -మిగతా 2 లో ...

వయనాడ్ బాధితులకు అండగా సీపీఐ

విశాలాంధ్ర-మచిలీపట్నం : విపత్కర పరిస్థితిలో ఉన్నవారిని ఆదుకోవాలని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు అన్నారు. సోమవారం భాస్కరపురంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ప్రతి వీధి తిరుగుతూ వయనాడ్ బాధితుల కోసం విరాళాలు సేకరించారు. ఆయన మాట్లాడుతూ వయనాడ్ బాధితులను ఆదుకోవడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. కేరళలోని నష్టపోయిన బాధితులకు వారి ఆర్తనాదాలు చూస్తూ ఉంటే మనసు చెల్లించి పోతుందని అందుకనే ప్రతి ఒక్కరు మంచి దృక్పథంతో ముందుకు నడిచి వారికి

చేయూతని అందించాల్సిన అవశ్యకత అందరిపైన ఉందని వారిని ఆదుకునేందుకు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, తుమ్మ చిన్నకొండయ్య, సీపీఐ నాయకురాలు మోదుమూడి అరుణకుమారి, బొడ్డు రాజు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల తర్వాతే పని సర్దుబాటు చేయాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: ఉపాధ్యాయ సంఘాలు ఐక్యవేదిక పక్షాన కంచికచర్ల మండల విద్యాశాఖ అధికారి బాలాజీకి, అసంబద్ధంగా ఉన్న ఉపాధ్యాయుల పని సర్దుబాటును బహిష్కరిస్తూ నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు వేముల భిక్షమయ్య మాట్లాడుతూ, 117 జీవోతో పని సర్దుబాటు చేయడం విద్యారంగాన్ని వినాశనం చేయడం అవుతుందని, ఈ విషయం సాక్షాత్తు నేటి విద్యాశాఖ మంత్రి గతంలో యువగళం పాదయాత్రలో చెప్పారన్నారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ ఉత్తర్వులు రద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈరోజు ఎందుకు వెనకడుగు వేస్తున్నారు. ఉపాధ్యాయవర్గానికి అర్థం కాని ప్రశ్న.ఈ ఉత్తర్వులు పని సర్దుబాటు -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థి ఉద్యమ పోరాట దీపిక ఏఐఎస్ఎఫ్

అనేక చారిత్రక ఉద్యమాలు నిర్వహించిన ఘనత ఏఐఎస్ఎఫ్ మాత్రమే దక్కుతుందని అన్నారు. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలతో ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనీ మోడీ 80 లక్షల ఉద్యోగాలు ఖాళీగావున్న భర్తీ చేయకుండా యువతను మోసం చేస్తున్నార న్నారు. నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీ కరణ, కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. విద్యార్థుల మధ్య మత విభజన చేయడానికి హిజాబ్ వంటి అంశాలతో రెచ్చగొడుతున్నారనీ అన్నారు. జ్యోతిష్యం వాస్తు కోర్సుల పేర్లతో విద్యార్థుల్లో మూఢనమ్మకాలను పెంచిపోషిస్తున్నా విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడానికి కామన్ యూనివర్సిటీ ఎన్రెన్స్ టెస్ట్ (సీయూఈటీ)పేరుతో విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాపితంగా విశ్వవిద్యాలయాలలో భర్తీకాకుండా మిగిలిపోయిన 50 శాతం పీజీ సీట్లు, విద్యార్థులకు ఫెలోషిప్పులు నిలిపివేసి విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు అడ్డుకట్ట వేశారని. 2021-222 నిధులు ఇప్పటిదాకా విడుదల చేయలేదు. టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల పాఠశాలల్లో ఉత్తీర్ణతా శాతం తగ్గుతున్న ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఏఐయస్ఎఫ్గా పోరాడాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కారేపు కార్తీక్, నగర అధ్యక్షులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవం

నడిపించేందుకు కృషి చేస్తుందన్నారు. ఎఐఎస్ఎఫ్ 88 సంవత్సరాలు పూర్తి చేసుకొని 89వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు మద్దినేని కిరణ్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా జీవో నెం.77 రద్దు చేసి పిజి విద్యార్థులను కాపాడాలని కోరారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పున:ప్రారంభించాలని చెప్పారు. తెనాలిలో పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో చైతన్య కళాశాల ప్రిన్సిపల్ తిరుపతిరావు, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు శివ, చెన్నూరి సాయి,తేజ, భూమేష్, సన్నీ, గౌతం, యశ్వంత్, తేజ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్యాసింజర్ రైలుకు పెదకూరపాడులో హాల్ట్ ఏర్పాటుకు సంతకాల సేకరణ

పెదకూరపాడులో గతంలో హాల్టు ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ రైలు పెదకూరపాడులో హాల్ట్ ఎత్తివేశారు. రైల్వే రికార్డులు ప్రకారం పెదకూరపాడు రైల్వే స్టేషన్ నుండి సికింద్రాబాద్‌కు రోజుకు సగటున 125 మంది ప్రయాణించినట్లు తెలుస్తుంది. మరలా ఆ ట్రైన్ కి హాల్టు కల్పించాలని, పల్నాడు ఎక్స్‌ప్రెస్ ను కూడా నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొగ్గు బాబు, కొమ్మాలపాటి శ్రీధర్, కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల తర్వాతే పని సర్దుబాటు చేయాలి

చేస్తే, ప్రీ హైస్కూల్లో ఆరు స్కూల్ అసిస్టెంట్ పోస్టులుపోయి, నలు గురు ఎస్జీటీలు వస్తారు. దీనివలన సబ్జెక్టు బోధన ఎలా సాధ్యపడుతుంది. ముఖ్యంగా 117 జీవో వలన మూడు, నాలుగు,ఐదు తరగతులు హైస్కూల్లో మెర్జి చేయడం వలన ప్రాథమిక పాఠ శాలలు నిర్వీర్యమైపోయాయి.తక్షణమే ఈ జీవోను రద్దు చేస్తూ పని సర్దుబాటును చేయ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకు లు విక్టర్ నగేష్,నంద్రు సురేష్, ఏపీటీఎఫ్ నాయకులు ప్రభు కిషోర్, యుటిఎఫ్ నాయకులు ఫణీంద్ర కుమార్, నాగేశ్వరరావు, రామారావు మరియు మహిళా నాయకులు మొదలగువారు పాల్గొన్నారు.

ర్యాగింగ్ కు వ్యతిరేకంగా కేఎల్‌యూలో ర్యాలీ

విశాలాంధ్ర-విజయవాడ: ర్యాగింగ్ వద్దు, స్నేహమే మంచిది అంటూ కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో సోమవారం వ్యాల్యూ ఎడ్యుకేషన్ సెల్, ఉమెన్ ఎంపోర్ మెంట్ సెల్, విద్యార్థి సంక్షేమ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన ప్రోవైస్ చాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ర్యాగింగ్ శిక్షార్హమైన నేరమన్నారు. విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ 42 ఏళ్ల చరిత్ర కలిగిన కెఎల్ యులో ర్యాగింగ్ అనేది తెలియకుండా విద్యార్థులు స్నేహపూర్వకమైన వాతావర ణంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకోవటంపై ఆనందం వ్యక్తం చేశారు. నూతనంగా వర్సిటీలో చేరిన విద్యార్థులు ఈ విషయాలను అవగాహన చేసుకోవాలన్నారు. వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ఎఫ్ ఈడీ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణారెడ్డి, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, విద్యార్థి సంక్షేమ విభాగ అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య, డాక్టర్ శ్రీధర్, కార్యక్రమ కో ఆర్డినేటర్, సైకాలజిస్టు విజయరత్నం, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు నాటక రంగాన్ని ప్రపంచానికి చాటిన ఆచంట

విశాలాంధ్ర-విజయవాడ: తెలుగు నాటక రంగానికి ప్రపంచ స్థాయిలో ఖ్యాతి తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి కీర్తిశేషులు ఆచంట వెంకటరత్నం నాయుడు అని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సోమవారం ప్రముఖ రంగస్థలం నటులు, రాష్ట్రపతి పురస్కార గ్రహీత, రంగస్థలం రారాజు కీర్తిశేషులు ఆచంట వెంకటరత్నం నాయుడు కాంస్య విగ్రహాన్ని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం ప్రాంగణంలో ఆయన ఆవిష్కరించారు. ఆచంట వెంకటరత్నం నాయుడు కుమారుడు ఆచంట బాలాజీ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటుచేసిన సభలో వెంకయ్య నాయుడు మాట్లాడారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆచంట వెంకటరత్నం నాయుడు వంటి వ్యక్తిత్వం కలిగిన మహనీయులు మన మధ్య లేకపోవడం బాధాకరంగా ఉన్న ఆయన జ్ఞాపకాలు, కళా రంగానికి ఆయన చేసిన సేవలు కృషి మరువలేని అన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కళామతల్లి ముద్దుబిడ్డ ఆచంట వెంకటరత్నం నాయుడు తెలుగు జాతి ఉన్నంత కాలం గుర్తిండిపోతారన్నారు. ఆచంట బాలాజీ నాయుడు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఇంత మహోన్నత కార్యక్రమం జరగలేదని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాబంధు, వ్యాపారవేత్త బడేటి ధర్మారావు,కళాపోషకులు దాసరి రాము, రోడ్ సేఫ్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు ఎన్జీవో సభ్యులు బేతు రామమోహనరావు, నాటక రంగ ప్రముఖులు బొప్పిళ్ళ పాటి వెంకట కృష్ణ సాయి, వ్యాసకర్త, తెలుగు నాటక రంగ వైభవం నూలు సాంబశివరావు, గుడివాడ కళాకారుల సంఘం అధ్యక్షులు బి రామ్మోహన్ రెడ్డి, రావి వెంకట్, అంబటి మధుమోహన కృష్ణ, గోళ్ల నారాయణరావు, వేముల హజార్తయ్య గుప్తా, ఆచంట బాలాజీ నాయుడు, బొజ్జా గౌరీ శంకర్, పి హరిత కుమారి, కంది గంగాధరరావు, పివిఎల్ నరసింహం, బొమ్మ రెడ్డి రవి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళా రంగంలో విశేష సేవలు అందిస్తున్న పలువురు కళాకారుల, కళ పోషకులను సత్కరించారు. శ్రీకృష్ణ రాయబారం, చింతామణి, సత్య హరిచంద్ర నాటకాలను ప్రదర్శించారు.

వలంటీర్లకు న్యాయం చేయండి

సీఎంకు వలంటీర్లు, ఏఐవైఎఫ్ నేతలు లేఖలు

విశాలాంధ్ర-విజయవాడ: వలంటీర్లకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి బకాయి పడ్డ రెండు నెలల గౌరవ వేతనాన్ని మంజూరు చేయించాలని, రాజీనామా చేసిన వాలంటీర్లను బలవంతపు రాజీనామాలుగా గుర్తించి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, అధ్యక్షులు ఎం.జగదీష్, వర్కింగ్ ప్రెసిడెంట్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవీ రమణ నాయక్, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు, ఆంధ్రప్రదేశ్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి లంక గోవిందరాజులు కోరారు. వాలంటీర్ల కు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్స్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, చీఫ్ సెక్రటరీ నిరబ్ కుమార్‌లకు సోమవారం లేఖలు మెయిల్ ద్వారా పంపించారు.ఈ సందర్భంగా వాలంటీర్లకి 10000 జీతం ఇస్తామని మరి అలాగే ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే ఎంప్లాయిమెంట్ చేయాలని, తమ సమస్యల్ని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకు కోవడం జరుగుతుందని తెలిపారు. మెయిల్స్ పంపిన వారిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రవి,రాజేష్,వాసు, మహదేవ్ లతోపాటుగా వాలంటీర్స్ పెద్ద సంఖ్యలో మెయిల్స్ పెట్టడం జరిగింది.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులుకృషి చేయాలని జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాలనుండి ప్రజలు జిల్లా కేంద్రానికి వస్తుంటారని, వారి పట్ల సానుకూలంగా వ్యవహరించాలన్నారు. ఘంటసాల మండలం ఎండకుదురు గ్రామ శివారు జీలగలగండి గ్రామస్తులు అల్లు శివరామకృష్ణప్రసాద్ తన ఇద్దరు కుమార్తెల చదువుకోసం, పెళ్లిళ్ల కోసం అప్పులు చేశామని తన భార్య బాలదుర్గ పేరున ఉన్న భూమిని 22 ఏ పరిధినుండి తొలగించి న్యాయం చేయమని కోరుతూ అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు, కిశోర బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరకంగా, మానసికంగా ఎదుగుదల లోపాలు కలిగి ఉంటారని అన్నారు. ఈ పరిస్థితి నుండి బయటపడాలం టే అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాల్లో ఉచితంగా ఇచ్చు 400 మిల్లీ గ్రాముల ఆల్బెండజోల్ మాత్రలను వినియోగించి నులిపురుగుల సంక్రమణను నిర్మూలించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ ఆనంద్ కుమార్, డ్వామా పీడీ సూర్యనారయణ, డిఎస్ఓ పార్వతి, డిపిఓ నాగేశ్వరరావు నాయక్, డిఎంహెచ్ఓ డా. గీతాబాయి, ఆర్ అండ్ బి ఇంజనీర్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి జె. జ్యోతి, సిపిఓ గణేష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సోనీ ఇండియా నుంచి బ్రావియా 8 ఓఎల్ఈడి టెలివిజన్ సిరీస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బ్రావియా 8 సిరీస్‌ని విడుదల చేస్తున్నట్లు సోనీ ఇండియా వెల్లడించింది. ఇది తమ అపూర్వ ఆదరణ పొందిన హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సిస్టమ్‌లకు విప్లవాత్మక జోడింపు. ఈ కొత్త సిరీస్ అత్యాధునిక ఓఎల్ఈడి సాంకేతికతను అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్ఆర్‌తో మిళితం చేసి, సాటిలేని చిత్ర నాణ్యత, జీవితపు తరహా ఆడియో అనుభవాలను అందిస్తుంది. ఆధునిక వీక్షకుల అభిరుచులకు అనుగుణంగా రూపొందించబడిన, బ్రావియా 8 సిరీస్ పర్ఫెక్ట్ బ్లాక్స్, ఖచ్చితమైన షాడో డీటెయిల్స్, డైనమిక్ కాంట్రాస్ట్‌ను అందిస్తుంది. అకౌస్టిక్ సర్ఫేస్ ఆడియో ప్లస్, డాల్బీ విజన్ అట్మాస్, ప్రముఖ స్ట్రీమింగ్ సేవల సహకారంతో అభివృద్ధి చేయబడిన వివిధ స్టూడియో కాలిబ్రేటెడ్ మోడ్‌లతో ధ్వనిని మెరుగుపరుస్తుంది.

బీఎస్‌హెచ్ హోమ్ అప్లయెన్సెస్ నుంచి అధునాతన డిష్‌వాషర్ శ్రేణి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గృహోపకరణాల పరిశ్రమలో అంతర్జాతీయంగా అగ్రగామి సంస్థ బీ ఎస్‌హెచ్ హోమ్ అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్.. బాష్, సిమెన్స్ డిష్ వాషర్ల సరికొత్త శ్రేణిని విడుదల చేసినట్లు వెల్లడించింది. పెద్ద భారతీయ కుటుంబాల అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన ఈ అత్యాధునిక డిష్‌వాషర్లు 15 ప్లేస్ సెట్టింగ్ సామర్థ్యంతో వస్తాయి. నలుపు రంగులో సొగసైన స్టెయిన్‌లెస్ స్టీల్ బేస్‌ను కలిగి ఉంటాయి.

త్రిపురలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లును ఏర్పాటు చేయనున్న గోద్రెజ్ ఆగ్రోవెట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): త్రిపురలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లింగ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ప్రకటించింది. త్రిపుర రాష్ట్రంలోని ధలై జిల్లాలో ఇది ఏర్పాటు చేయనుంది. కంపెనీ ప్రస్తుతం సంవత్సరానికి మూడు లక్షల సామర్థ్యంతో నర్సరీని అక్కడ నిర్వహిస్తోంది. దానిని సంవత్సరానికి ఐదు లక్షలకు పెంచాలని యోచిస్తోంది. కంపెనీ అధునాతన పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని కూడా సమీపంలో ఏర్పాటు చేస్తుంది. వీటితో పాటుగా ఆయిల్ పామ్ కోసం ఆయిల్ పామ్ రైతులకు సమగ్ర సహాయాన్ని అందించే వన్-స్టాప్ సొల్యూషన్ సెంటర్, సమాధాన్ కేంద్రాన్ని ప్రారంభించనుంది. మిల్లు, ఆర్ అండ్ డి సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో త్రిపుర రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి రతన్ లాల్ నాథ్ తో పాటు, మలేషియాలోని ఎస్.డి. గుత్రీ ప్లాంటేషన్స్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ హెడ్ డాక్టర్ హరికృష్ణ కులవీరసింగం పాల్గొన్నారు.

గ్రేటర్ పసిఫిక్ క్యాపిటల్ నుంచి 25 మిలియన్ డాలర్లను సేకరించిన కైనెటిక్ గ్రీన్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: అంతర్జాతీయ ప్రైవేటు ఈక్విటీ సంస్థ, గ్రేటర్ పసిఫిక్ క్యాపిటల్ (జీపీసి) నుంచి 25 మిలియన్ అమెరికన్ డాలర్లను సేకరించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. కైనెటిక్ గ్రీన్ 2016లో ఈవి రంగంలోకి ఒక మార్గదర్శక ఈవి ఓఇఎం గా ప్రవేశించిందన్నారు. సంస్థకు కైనెటిక్ గ్రూప్ వ్యవస్థాపకులు ఫిరోడియా కుటుంబంలోని మూడవతరం సభ్యుడు సులజ్జా ఫిరోడియా మోత్వాని నాయకత్వం వహిస్తున్నారన్నారు. రాబోయే సంవత్సరంలో 1,00,000 ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జీసీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఇండియా సహ-అధిపతి నందన్ దేశాయ్ మాట్లాడుతూ కైనెటిక్ గ్రీన్ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లో చేరతారని తెలిపారు. 2024 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్న అదనపు 15 మిలియన్ అమెరికన్ డాలర్ల నిధులను పొందడానికి కంపెనీ ఇతర సంభావ్య పెట్టుబడిదారులతో చురుకైన చర్చలు చేస్తున్నారు.

'యే సైన్స్ హై' పేరుతో చికెన్ పాక్స్, షింగిల్స్‌పై జీఎస్‌కే అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ: చికెన్ పాక్స్, షింగిల్స్ (సర్పి) పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు గ్లాస్ కో స్మిత్‌క్లైన్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ జీఎస్‌కే నూతన ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రముఖ నటులు అమితాబ్ బచ్చన్, మనోజ్ పహ్వా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. చికెన్‌పాక్స్, షింగిల్స్ (సర్పి) మధ్య శాస్త్రీయ సంబంధాన్ని వివరిస్తున్నారు. ఈ ప్రచార చలనచిత్రాలు సర్పి గురించి మాట్లాడటానికి ఇద్దరు స్నేహితుల మధ్య రోజువారీ సంభాషణలను ఉపయోగించుకుంటాయి. మధుమేహం ఉన్న వారిలో షింగిల్స్ పెరిగేందుకు ఉన్న అవకాశాలను సైతం చర్చిస్తాయని జీఎస్‌కే ప్రతినిధి పేషెంట్ ఎంపవర్‌మెంట్ హెడ్ విగ్యేతా అగర్వాల్ వెల్లడించారు. 50 ఏళ్లు పైబడిన పెద్దలను షింగిల్స్, దాని నివారణ గురించి తమ వైద్యులతో మాట్లాడమని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఒక వ్యక్తికి చికెన్‌పాక్స్ ఉంటే వారి శరీరంలో నిద్రాణమైన వైరస్ తిరిగి క్రియాశీలం కావడం వల్ల షింగిల్స్ వస్తుందనీ, మధుమేహం కలిగి, చికెన్‌పాక్స్ చరిత్ర కలిగిన వ్యక్తులకు షింగిల్స్ అభివృద్ధి చెందే ప్రమాదం 40 శాతం ఎక్కువ అన్నారు. రక్తంలో చక్కెర స్థాయిలు రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తాయనీ, రోగ నిరోధక శక్తి తగ్గినప్పుడు చికెన్‌పాక్స్ వైరస్ క్రియాశీలకంగా మారటం తో పాటుగా షింగిల్స్ ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతుందని వివరించారు.

లారీ ఢీకొన్న స్కూటీ-ఒకరి మృతి

విశాలాంధ్ర-కంచికచర్ల: పట్టణంలో మార్కెట్ యార్డ్ వద్ద సోమవారం తెల్లవారు జామున ఆగి ఉన్న లారీని స్కూటీ ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కంచికచర్ల పోలీసుల వివరాల ప్రకారం విజయవాడ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న పైపుల లారీ కంచికచర్ల మార్కెట్‌యార్డ్ సమీపంలోకి వచ్చేసరికి మరమ్మతులతో ఆగింది. తెల్లవారుజామున 3:45 గంటల ప్రాంతంలో పరిటాల గ్రామానికి చెందిన ముంగి సీతయ్య వంటలు పని కోసం స్కూటీపై వెళుతూ ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు.దీంతో తీవ్రంగా గాయపడిన సీతయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కంచికచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడిపందేల శిబిరంపై దాడి

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి పోలీస్‌స్టేషన్ పరిదిలో కోడిపందేల శిబిరంపై పోలీసులు మెరుపుదాడి చేసి ఏడుగురు కోడి పందెం రాయుళ్లను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.3,460, కాలుకికత్తి కట్టి ఉన్న ఒక కోడిని స్వాధీనం చేసుకున్నారు. కూచిపూడి ఎస్ఐ ఎం సుబ్రమణ్యం తెలిపిన వివరాలు ప్రకారం అయ్యంకి గ్రామబహిరంగ ప్రదేశంలో నిర్వహిస్తున్న కోడిపందాల శిబిరంపై సిబ్బందితో దాడి చేశామని, దాడిలో దొరికిన చినముత్తేవి, అయ్యంకి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు వివరించారు. కాగా, మండలంలో ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు గుడ్లవల్లేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 13వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటలకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్ అధ్యక్షతన జరుగుతుందని గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డి.కృష్ణవేణి తెలిపారు. అధికారులు అందరూ సమగ్ర నివేదికతో హాజరు కావాలని ఆవిడ అధికారులను ఆదేశించారు.

ఎండిఓకు ఎంపీపీ సత్కారం

విశాలాంధ్ర-కూచిపూడి : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఐదు నెలల కాలంలో ఓర్పు నేర్పుతో విధులు నిర్వహించి అందరి అభిమానాన్ని పొందిన చంద్రశేఖర్ అభినందనీయులని ఎంపీపీ కొండేటి ఇందిర చందు దంపతులు సత్కరించి ఆయన సేవలనుకొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో నూతలపాటి శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ చిందా శ్రీనివాస రాజు, జూనియర్ అసిస్టెంట్లు చింతా రామ్మూర్తి, ఎస్ వి ప్రవీణ్, పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో శ్రమదానం

విశాలాంధ్ర-గుడివాడ : ఎమ్మెల్యే వేనిగండ్ల రాము ఆధ్వర్యంలో సోమవారం స్థానిక 35వ వార్డులో శ్రమదానం, ఐ లవ్ గుడివాడ కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదిక నుండి 35వ వార్డు రాయల అప్పారావు వీధి వరకు సామాజిక, స్వచ్ఛంద, సేవా సంస్థల సభ్యులు, విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రతపై ఎమ్మెల్యే రాము అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలతో 35వ వార్డులోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీలలో, రోడ్ల వెంబడి ఉన్న చెత్తను ఎమ్మెల్యే రాము మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, స్వచ్ఛంద సంస్థలు కలసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విలేకర్లుతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు గొప్ప ఆలోచనల నుండి పుట్టిన జన్మభూమి, శ్రమదానం కార్యక్రమాల్లో ప్రతిపౌరుడు భాగస్వామ్యుడు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు, టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నందివాడ అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, 35 వార్డు పెద్దలు లయన్స్ క్లబ్, భారత్ వికాస్ పరిషత్, వాకర్స్ అసోసియేషన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాల నిర్మూలన చట్టం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: మహారాష్ట్రలో మాదిరిగా తెలుగు రాష్ట్రాల్లో కూడా మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం తీసుకురావల్సిన ఆవశ్యకత ఉందని నాస్తిక,హేతువాద, సైన్స్ ప్రచార సంఘాల ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీల కు వినతి పత్రాలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. ప్రజా సంఘాల సమావేశం స్థానిక బాలోత్సవ భవనంలోని జనవిజ్ఞాన వేదిక హాల్ నందు జే .మురళీధర్ అధ్యక్షతన జరిగింది. జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ , ప్రఖ్యాత వైద్యులు జి.సమరం మాట్లాడుతూ ప్రపంచం శాస్త్ర, సాంకేతిక రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో సైతం మూఢనమ్మకాలు సమాజాన్ని పట్టి పీడుస్తుండటం దారుణమన్నారు. హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్నె వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రోజు రోజుకు రాష్ట్రంలో జ్యోతిష్యం, వాస్తు,రంగురాళ్లు, తాయెత్తులు, చేతబడి , బాణామతి, రుద్రాక్షలు ఇలా రకరకాలుగా ఆకట్టుకునే ప్రకటనల ద్వారా విద్యావంతులలో సైతం భ్రమలు కల్పించి కొందరు బాబాలు, స్వామిజీలు మోసం చేస్తున్నారన్నారు. అరసం అరుణకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల్లో మత పరమైన క్రతువులు నిషేధించాలని, పాలనలో మత పరమైన జోక్యం ఉండరాదని అన్నారు. జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు నాయకులు కే శ్రీనివాస్, వెలగా శ్రీనివాస్, ప్రజానాట్యమండలి నాయకులు సుబ్బారెడ్డి, జాషువా సంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఆగస్టు 20న హేతువాది నరేంద్ర దబోల్కర్ 11 వ వర్ధంతి సందర్భంగా అన్ని జిల్లాలలో ప్రాంతీయ సమావేశాలు నిర్వహించాలన్నారు.

ఉపాధ్యాయుల పని సర్దుబాటు ఆపివేయాలి

విశాలాంధ్ర-గుడివాడ : ప్రస్తుతం రాష్ట్ర విద్యాశాఖ చేపట్టిన పని సర్దుబాటు ప్రక్రియ గతంలో ఎన్నడూ లేని విధంగా వివాదాస్పదంగా గందరగోళంగా ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేసేదిగా తయారైందని ఎస్టీయూ కృష్ణాజిల్లా అధ్యక్షా, కార్యదర్శులు డి.చంద్రశేఖర్, పి.ఇమ్మానునేయల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ గతంలో మండల స్థాయిలో సాఫీగా నిర్వహించిన కొన్ని సర్దుబాట్ల ప్రక్రియను టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా ఆన్‌లైన్ వివరాల సేకరణ పేరుతో తప్పుల తడకగా ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురయ్యే విధంగా జాబితాలు వెలువరించారన్నారు. దీనిని తక్షణమే నిలిపివేసి, క్రింది స్థాయిలో మాన్యువల్‌గా పని సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు నిర్ధారించిన కేడర్ సీనియారిటీ జాబితాలు ఒకరకంగా ఉండగా, విద్యాశాఖ ఆన్లైన్‌లో విడుదల చేసిన మిగులు టీచర్ల జాబితాలలో ఉద్యోగంలో చేరిన తేదీ ప్రకారం సీనియారిటీని లెక్కించి, గందరగోళానికి తెర తీశారన్నారు. మేనేజ్మెంట్ వారీ పని సర్దుబాటు చేయకుండా మున్సిపల్ జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను కలిపి ఒకే గాటన కట్టి సర్దుబాటు చేయాలనుకోవడం సరికాదన్నారు. జీవోలు 117, 128 పురపాలక పాఠశాలలకు వర్తించకపోయినా, వాటి ప్రకారం బలవంతంగా విద్యాశాఖ సర్దుబాటును పురపాలక పాఠశాలలపై రుద్దడం సరికాదని, తక్షణమే దీనిని ఉపసంహరించి మేనేజ్మెంట్ వారీగా క్రింది స్థాయిలో మాన్యువల్ విధానంలో సర్దుబాటులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ : విశాలాంధ్ర ఎంప్లాయీస్ యూనియన్ వజ్రోత్సవాలను పురస్కరించుకుని జులై 30వ తేదీన విశాలాంధ్ర సిబ్బంది, కుటుంబ సభ్యులకు ఇఎస్ఐ గుణదల ఆసుపత్రి అధ్వర్యాన వైద్యశిబిరం నిర్వహించిన ఇఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వజ్రా జ్యోతికి విశాలాంధ్ర ఎంప్లాయీస్ యూనియన్ సోమవారం ఆత్మీయ సత్కారం చేసింది. విశాలాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కూన అజయ్ బాబు, ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి మోదుమూడి మురళీకృష్ణ శాలువ, జ్ఞాపికను డాక్టర్ జ్యోతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇఎస్ఐ ఆసుపత్రి ఉద్యోగి ప్రగతి, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొడాలి శేషయ్య, విశాలాంధ్ర ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఆదెళ్ల సురేశ్‌బాబు, కలక రాజు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ప్రతిజ్ఞలు

విశాలాంధ్ర-చల్లపల్లి : డ్రగ్స్ ఫ్రీ ఇండియా లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాలతో సోమవారం చల్లపల్లి మండల పరిధిలోని గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. చల్లపల్లి జడ్పీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయరాధిక, ఈవోఆర్డీ బూరేపల్లి అశోక్ కుమార్, ఎస్ఐ సిహెచ్. చిన్నబ్బాయి, పంచాయతీ కార్యదర్శి పివి. మాధవేంద్రరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

15న ఉయ్యూరులో సీఎం చంద్రబాబు పర్యటన

విశాలాంధ్ర-ఉయ్యూరు:- ఈనెల 15న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉయ్యూరులో పర్యటించనున్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి డి.రాజు, నగరపంచాయతీ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, వార్డ్ కౌన్సిలర్ పలియల శ్రీనులు సోమవారం చంద్రబాబు ప్రారంభించనున్న అన్న క్యాంటీన్ ప్రాంతాన్ని పర్యటించారు. అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవంను తొలి విడతలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు ఇక్కడ నుంచి ప్రారంభించనున్నారు.

మంగళ, బుధ వారాలలో విద్యుత్ నిలిపివేత

విశాలాంధ్ర-వీరులపాడు: ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ని అందించాలనే ఉద్దేశ్యంతో మండలంలోని జుజ్జూరు గ్రామంలో అన్ని విద్యుత్ ట్రాన్స్ ఫార్మ్ సింగల్ ఫేజ్ నుండి త్రీ ఫేజ్ కి అప్ గ్రేడ్ చేస్తున్నట్లు మండల ఏఈ కృష్ణా రెడ్డి తెలిపారు. మంగళ, బుధ వారాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 06 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.

పారాథైరాయిడ్ క్యాన్సర్‌కు ఏవోఐలో విజయవంతంగా చికిత్స

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గుండె వైఫల్యంతో పాటుగా అరుదైన పారాథైరాయిడ్ క్యాన్సర్‌తో బాధ పడుతున్న 35 ఏళ్ల మహిళకు మంగళగిరి అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏఓఐ)లో విజయవంతంగా చికిత్స నిర్వహించారు. సాధారణ ఎముకల నొప్పి, బలహీనతతో ఏఓఐకి రోగి వచ్చారు. ఆరు నెలలుగా ఈ సమస్యను అనుభవిస్తున్నారు. ఆమె గతంలో నొప్పికి, పారాథైరాయిడ్‌కు చికిత్స తీసుకున్నారు. కానీ ఆమెకు సమస్యకు సంబంధించిన లక్షణాలు కొనసాగుతూనే వున్నాయి. సమస్య తీవ్రత తెలుసుకునేందుకు చేసిన తదుపరి పరీక్షలలో ఆమె రక్తంలో అధిక స్థాయి కాల్షియం, ఎడమ పారాథైరాయిడ్ గ్రంధి అతి చురుగ్గా ఉన్నట్లు వెల్లడైంది. ఈ పరిస్థితిని హైపర్‌పారాథైరాయిడిజంతో కూడిన ప్రైమరీ హైపర్‌కాల్సెమియా అని పిలుస్తారు. మిబి స్కాన్ ఎడమ పారాథైరాయిడ్ గ్రంధి పెరిగినట్లుగా చూపించింది. ఇది అన్నవాహిక (ఆహార పైపు)కు అతుక్కుని ఉంది. దీనికి తోడు, ఆమెకు తేలికపాటి గుండె వైఫల్యంతో ఏట్రియాల్ సెప్టల్ డిఫెక్ట్ (ఏ.ఎస్.డి) అనే గుండె పరిస్థితి ఉన్నట్లు నిర్ధారణ అయింది. సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కళ్యాణ్ పోలవరపు, డాక్టర్ ఇషాంత్ అయినపూరి మాట్లాడుతూ, “రోగి గుండె పరిస్థితి కణితి స్వభావం కారణంగా ఇది సవాలుతో కూడుకున్న కేసు. అయినప్పటికీ, మల్టీడిసిప్లినరీ విధానం, జాగ్రత్తగా ప్రణాళికతో, మేము కణితిని విజయవంతంగా తొలగించి, రోగి పరిస్థితిని స్థిరీకరించగలిగాము. ఈ కేసు అరుదైన, సంక్లిష్ట క్యాన్సర్లను నిర్వహించడంలో ప్రత్యేక సంరక్షణ ప్రాముఖ్యతను వెల్లడిస్తుందన్నారు. సిటిఎస్ఐ దక్షిణాసియా సీఈఓ హరీష్ త్రివేది మాట్లాడుతూ, దక్షిణాసియా అంతటా ప్రపంచ స్థాయి క్యాన్సర్ సంరక్షణను అందించాలనే మా లక్ష్య సాకార దిశగా చేస్తున్న ప్రయత్నాలకు ఈ కేసు ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. విజయవాడ ఏఓఐ ఆర్సీవోవో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి చికిత్సా ఎంపికలను అందించడం తమకు గర్వకారణంగా వుందని అన్నారు. ఈ విజయం తమ సామర్థ్యాలను ప్రదర్శించడమే కాకుండా, క్యాన్సర్ చికిత్స ఫలితాలను మెరుగు పరచడం, ఈ ప్రాంతం అంతటా రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచాలనే తమ లక్ష్యాన్ని పునరుద్ఘాటిస్తుందని పేర్కొన్నారు.

ఇదో సరిహద్దు సమస్య? - పట్టపగలే భారీ చోరీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): పట్టపగలే విజయవాడలో చోరీ జరిగింది. నిత్యం జనసంచారం ఉండే ప్రాంతంలో దొంగలు బంగారం, డబ్బు దోచుకున్నారు. ఈ ఘటన సోమవారం కొత్తపేట లెనిన్‌భవన్ సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళితే కోతపేటకు చెందిన సుజాత సమీపంలోనే ఓ స్వీట్స్ షాప్‌లో పనిచేస్తారు. భర్త లక్ష్మీ నారాయణ కాళేశ్వరావు మార్కెట్ వద్ద టిఫిన్ సెంటర్ ఉంది. మధ్యాహ్నం లక్ష్మీనారాయణ భోజనం చేసి వెళ్లిన తర్వాత ఇంటికి తాళం వేసి వెళ్లారు. కొద్దిసేపటికే ఇంటి తాళం పగలకొట్టి ఉందని స్థానికులు సమాచారం అందించారు. భార్యభర్తల ఇంటికి వచ్చి లోపల చూడగా సుమారు రూ.10లక్షల బంగారం ఆభరణాలు, రూ.30 వేలు నగదు చోరీకి గురైంది. ఘటనా స్థలానికి వన్ టౌన్ పోలీసులు పరిశీలించారు. అయితే ఆ ప్రాంతం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందని వారికి సమాచారం ఇచ్చారు. దీంతో ఇద్దరి మధ్య సరిహద్దు సమస్య ఏర్పడింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు చిరవరికి టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

In The Court of The IV Addl Junior Civil Judge at Vijayawada
O.S. No. 2424/2022

Between :
Canara Bank (Erstwhile Syndicate Bank) Rep by its Chief Manager Labbipet Branch, Vijayawada
--- Plainfiff

And

G.Naga Surya Charan And 3 Others --- Defendants
Defendant No 3 : G.V.V.S. Naga Raju S/o G.V.Koteswara Rao, Flot No. FF8, Nanda Towers, Pitchaiah Street, Labbipet, Vijayawada-10

పై నెంబరు దావాలో **మూడవ ప్రతివాది** అయిన మీకు పై దావా సమన్లు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ప్రచురణ ద్వారా సదరు దావా సంగతులు తెలియచేయవల సినదిగా పై కోర్టువారు ఆదేశించియున్నారు. కావున **తేది : 29-08-2024వ తేదీన ఉదయం గం. 10:30 నిమిషములకు** శ్రీ పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేదా మీ న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 29-08-2024

BSNK LAW ASSOCIATES
B.Suryanarayana Kumar, B.Com, B.L, (BSMK)
B.Sai Krishna Karthik, MBA., L.L.B (BSKK)
32-15-104, 1st Floor, 0-1, Classic Towers, Ratnamamba Street, Moghalrajpuram, Vijayawada-10
Cell : 98480 17859, 81859 56019
విజయవాడ : 12-08-2024

ఎస్పీఎఫ్ టోపీ, బెల్ట్, లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఎస్పీఎఫ్ నూతన టోపీ, బెల్ట్, లోగోను డైరెక్టర్ జనరల్ డాక్టర్ సీఎం. త్రివిక్రమ్ వర్మ, ఐజీ బీ.వీ.రామిరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ జనరల్ ఆఫ్ పోలీస్ ప్రతిపాదించిన మేరకు వివిధ శాఖల్లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది యూనిఫామ్ ప్యాటర్న్‌లో మార్పులు చేస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా ఏపీ ప్రత్యేక రక్షణ దళం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సీ.ఎం.త్రివిక్రమ్ వర్మ, ఎస్పీఎఫ్ సిబ్బంది యూనిఫామ్ ప్యాటర్న్‌లో మార్పులు చేయమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఆ ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించి ఎస్పీఎఫ్ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ క్యాప్, బెల్ట్, లోగోలో మార్పులు చేస్తూ ఈనెల 8వతేదీన ప్రభుత్వ ఉత్వర్వులు జారీ చేసింది. నూతనంగా రూపుదిద్దుకున్న క్యాప్, బెల్ట్, లోగోలను సిబ్బంది అందజేశారు. ఈకార్యక్రమంలో ఏపీఎస్పీఎఫ్ కమాండెంట్ ఎం.శంకరరావు, విజయవాడ జోన్ అసిస్టెంట్ కమాండెంట్ పీఏఎస్ ఎన్.మల్లిఖార్జునరావు, సిబ్బంది పాల్గొన్నారు.

తగ్గుతున్న వరద ఉధృతి

విశాలాంధ్ర-అవనిగడ్డ : సముద్రుడి వైపు పరుగులు పెడుతున్న కృష్ణమ్మ శాంతించింది. గత ఆరు రోజుల నుండి దివిసీమలోని నదీ పరివాహక ప్రాంత లోతట్టు ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన కృష్ణమ్మ శుక్రవారం కొంత మేర శాంతించింది. గత 4 రోజుల నుండి మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామానికి అవనిగడ్డతో సంబంధాలు తెగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన పడవ ప్రయాణమే గ్రామస్తులకు శరణ్యం అయ్యింది. ప్రకాశం బ్యారేజి నుండి 2 లక్షల క్యూసెక్ల నీటిని ఉదయం విడుదల చేయడంతో మొత్తం మీద కృష్ణమ్మ సముద్రుడి వైపు పరుగులు పెట్టడం తగ్గింది.

సాగునీరు విడుదల

విశాలాంధ్ర-వత్సవాయి : మండలంలోని పోలంపల్లి లిఫ్ట్ స్కీమ్ వద్ద పోలంపల్లి, పెంట్యాలవారిగూడెం ఎత్తిపోతల పథకం ద్వారా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నీటిని విడుదల చేసి రైతులకు సాగునీరు విడుదల చేశారు ఈ ఎత్తిపోతల పథకం ద్వారా ఆంధ్ర, తెలంగాణ రైతులకు సుమారు మూడువేల ఎకరాలకి సాగునీరు అందుతుంది. రైతాంగానికి ఆనందం దాయకం అని రైతులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం చైర్మన్ పెంటేల వెంకటేశ్వరరావు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు సిపిఎం జిల్లా నాయకులు చిరుమామిళ్ళ హనుమంతురావు పెంటేల శ్రీనివాసరావు తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ స్థాయిలో పాల్గొన్నారు

డివైడర్ తొలగించండి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో గతం నుంచి ఉన్న డివైడర్‌ను కొందరు వ్యక్తులు తొలగించిన విషయమై వెంటనే విచారించి, చర్యలు తీసుకోవాలని కోరుతూ, సోమవారం అధికారులకు కొందరు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. స్థానిక రెడ్డిగూడెం రోడ్డులో ఆర్అండ్‌బి అధికారులు గతంలో రహదారి మధ్యలో రాకపోకల సమస్య తలెత్తకుండా డివైడర్ నిర్మాణం చేపట్టారని, దీనిని అధికారులకు ఎటువంటి సమాచారం లేకుండా కొందరు వ్యక్తులు ఇటీవల తొలగించారని పేర్కొంటూ అధికారులు నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అర్జీ అందించారు. రహదారిని ఆక్రమించేందుకు అడ్డుగా ఉందన్న కారణంగా దీన్ని తొలగించారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వెంటనే డివైడర్ తొలగించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తమ వినతిపత్రంలో కోరారు. దీనితోపాటు ఇందిరానగర్‌లో సిసి రహదారుల నిర్మించిన సమయంలో రహదారి జంక్షన్లలో మురుగునీరు పోయేందుకు అవసరమైన తూముల ఏర్పాటు చేయలేదని, వీటిని వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ మరో వినతిపత్రం వచ్చింది.

నైతిక విలువలకు కట్టుబడి ఉండాలి: వెంకయ్య నాయుడు

విశాలాంధ్ర-గన్నవరం : రాజకీయ నాయకులు నైతిక విలువలకు కట్టుబడి ఉండాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు సూచించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా సోమవారం సాయంత్రం ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టులో వెంకయ్య నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. యార్లగడ్డను సాదరంగా ఆహ్వానించిన వెంకయ్య నాయుడు దాదాపు గంటన్నర సేపు వారిద్దరూ వివిధ అంశాలపై మాట్లాడుకున్నారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించటంతో పాటు, తగు సూచనలు సలహాలు ఇవ్వాలని వెంకయ్య నాయుడును యార్లగడ్డ కోరారు. యార్లగడ్డ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఆయన నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు.

మొవ్వ ఎండిఓ బదిలీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ఎండిఓ గా ఏడాది మార్చి నెలలో గుంటూరు జిల్లా నుంచి బదిలీపై వచ్చిన జి. చంద్రశేఖర రావు బదిలీ అయ్యారు. ఈ మేరకు కృష్ణాజిల్లా సీఈవో సోమవారం ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో 29 మంది ఎండిఓ లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వగా దీనిలో ఆయనను తిరిగి గుంటూరు జిల్లాకి కేటాయించారు.

చిరు వ్యాపారులు ట్రాఫిక్‌కు ఇబ్బందులు సృష్టించొద్దు

విశాలాంధ్ర-గుడివాడ : రోడ్ల వెంబడి చిరు వ్యాపారులు ట్రాఫిక్‌కు అంతరాయం సృష్టించొద్దు ట్రాఫిక్ ఎస్.ఐ ప్రసాద్ అన్నారు. సోమవారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పట్టణంలోనీ ప్రధాన రహదారులు వెంబడి ట్రాఫిక్ ఇబ్బందులు కారణమవుతున్న తోపుడుబల్లపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ రోడ్ల మీదకు వచ్చిన తోపుడుబళ్లను ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా చిరు వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. పట్టణంలో వాహనాల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో వాహనదారులతో పాటుగా, చిరు వ్యాపారులు కూడా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మారిన ట్రాఫిక్ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రత్నరాజు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

అడంగులలో పొలాన్ని నమోదు చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : నిడుమోలు ఆయకట్టు పరిధిలోగలభూములు అడంగులలో నమోదు కాలేదని మీకోసంలో ఇచ్చిన అర్జీతో నమోదు చేయాలని రైతు ఎం నాగేశ్వరరావు తాసిల్దార్ కే మస్తానురావుకు అందజేశారు.

బాలికలకు భోజన ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 110 మంది బాలిక విద్యార్థులకు భోజనం చేయడానికి స్టీల్ ప్లేట్లు పంపిణీ చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే హరి కిషోర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ గ్రామానికి చెందిన చెన్ను శ్యామ్ కుమార్, చెన్ను నామ్ కుమార్ ల జ్ఞాపకార్థం అతని స్నేహితుడు తోకల ఉదయ్ కుమార్ తన సొంత నిధులు పదివేల రూపాయలు వెచ్చించి ప్రత్యేకంగా బాలికలకు స్టీలు భోజన ప్లేట్లు పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు మసిముక్కు రాంబాబు, విద్యార్థునులు పాల్గొన్నారు.

నగరంలో తమిళ స్టార్ నటుడు విక్రమ్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: స్టార్ నటుడు విక్రమ్ విజయవాడలోని సందడి చేశారు. ఆయన నటించిన హిస్టారికల్ ఫాంటసీ యాక్షన్ మూవీ తంగలాన్ ఈ నెల 15న ఆడియన్స్ ముందుకు రానుందని తెలిపారు. సినిమా చూస్తున్నంత సేపు ప్రేక్షకులు మరో ప్రపంచంలో విహరిస్తారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సినిమా బృందం విజయవాడలో సందడి చేసింది. ఈ సందర్భంగా బాబాయ్ హొటల్‌లో టిఫిన్ చేసి తంగలాన్ మూవీ టీం సందడి చేసింది. నాయకానాయికలు విక్రమ్, మాళవిక మోహన్ హొటల్‌కు వచ్చిన వారితో సరదాగా ముచ్చటించారు. అభిమానులతో సెల్ఫీలు దిగారు. భిన్నమైన ఈ కథలో గ్లామర్‌కు అస్సలు చోటులేదన్నారు. సినిమా చూస్తున్నంత సేపు ప్రేక్షకులు మరో ప్రపంచంలో విహరిస్తారని పేర్కొన్నారు. ఈ సినిమాకు సెకండ్ పార్ట్ కూడా ఉంటుందని తెలిపారు.

కార్యదర్శి అర్జునరావుకు పౌర సన్మానం

విశాలాంధ్ర-ఘంటసాల : లంకపల్లి పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన అర్జున్ రావు సేవలు అభినందనీయమని సర్పంచ్ డి.విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ మాడెం నాగరాజు అన్నారు. ఘంటసాల మండలం లంకపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన కందుల నాగ నాంచారమ్మను, కార్యదర్శిగా బదిలీ పై వెళ్లిన బోలెం అర్జునరావును లంకపల్లి గ్రామ సచివాలయం, పంచాయతీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురు కార్యదర్శులను సర్పంచ్ డి.విజయలక్ష్మి, వైస్ ఛైర్మన్ మాడెం నాగరాజు, కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి, సిబ్బంది దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాధవరావు, గ్రామస్తులు కొల్లూరి పద్మారావు, కొండపల్లి ఆంజనేయులు, సచివాలయం, పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ వాగ్దేవిలో సంప్రదాయంగా గజ్జ పూజ

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ వారి నృత్యకళాకేంద్రంలో నృత్యాలయ వ్యవస్థాపకుడు నాట్యాచార్యుడు సప్పా శివకుమార్, ధనలక్ష్మిలు నటరాజమూర్తికి, దేవతామూర్తులకు పూజాదికాలు నిర్వహించారు. కూచిపూడి నాట్య సంప్రదాయంలో అత్యంత ముఖ్యమైనది గజ్జపూజ. చిన్నారులకు నాట్యాచార్యులు మువ్వలను అందించారు. చిన్నారులు పలు సంప్రదాయ కీర్తనలకు నృత్యాభినయం చేసారు. మృదంగంతో నేరెళ్ళ ఫణికుమార్, వేణువుతో వనమాలిలు రక్తిగా అనుకూల సహకారం అందించారు.

దోమల నిర్మూలన చర్యలు

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామాలలో వైరల్ ఫీవర్లు తగ్గుముఖంపట్టకపోవటంతో ఉన్నతాధికారులు ఆదేశాలతో క్లోరినేషన్, దోమల నిర్మూలన మందులుచల్లించటంలో నిమగ్నమైనారు. దీనిలో భాగంగానే కూచిపూడిలో కార్యదర్శి ఇస్లావతు భవాని ఆధ్వర్యంలో ఫాగింగ్ మిషన్ ద్వారా ఎబిట్ దోమల నిర్మూలన గ్రామంలోని బజార్లలో చల్లించారు.

జీఓ 117ను వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో పని సర్దుబాటు పేర ఉపాధ్యాయులను మానసికక్షోభకు గురిచేస్తోందని వెంటనే 117 జిఓ ని రద్దు చేయాలని ఫాప్టో నాయకులు ఎల్.నరేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం మండల విద్యా వనరుల భవనంలో పని సర్దుబాటు అంటూ (సర్ప్లస్) ఉపాధ్యాయులు కౌన్సెలింగ్ కి హాజరు కావాలని సమాచారం మండల విద్యాశాఖాధికారి మేసేజ్ పెట్టడంతో ఉపాధ్యాయులు నానా తంటాలు పడి గుడ్లవల్లేరు మండల కార్యాలయానికి చేరారు.దీనిపై మండల విద్యాశాఖాధికారులకి సరైన సమాచారం లేకపోవడంతో పై అధికారులకు చరవాణి ద్వారా సమాచారం తెలుసుకుని చివరికి వాయిదా పడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ అధికారంలోకి వచ్చాక 117జిఓ ని రద్దు చేస్తామని హామీ ఇచ్చారని ఇప్పుడు పని సర్దుబాటు అంటూ ఉపాధ్యాయులను మండలస్థాయి, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి లో పంపాలని ఆర్డర్లు పంపితే ఎలాగని,1998,2008 ఉపాధ్యాయులు (ఎంటిఎస్) వారు ఆర్డర్ లో ఒక్కటిచ్చి కౌన్సెలింగ్ లో సుదూర ప్రాంతాలకు పంపారని మరల ఇప్పుడు ఏ ప్రాంతానికి పంపుతారోనని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వేంటనే సదరు జిఓ ని నిలుపదల చేసి న్యాయబద్ధం గా పని సర్దుబాటు చేయాలని, డిమాండ్ తో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మీఓ లు జె.జగన్మోహన రావు, గోపాలరావు లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు డి. వరలక్ష్మి ఎం.ఆరోగ్యం, హరి శ్రీనివాస్, సుభాకర్ రావు, శ్రీనాథ్ జి.రాజేంద్ర ప్రసాద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపులో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంపులో అవగాహనా సదస్సు సోమవారం ముచ్చింతాలలో ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంపు మరియు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఏఎన్‌సి రిజిస్ట్రేషన్ గురించి, బిపి మరియు షుగర్ ప్రజలకు అవగాహనా కల్పించి స్క్రీనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్ ఇందిరా, ఏబిపి కోఆర్డినేటర్ మోహన్ సందీప్, ఎంఎల్‌హెచ్‌పి రాధా, ఏఎన్ఎం ఆనంద భారతి, అంగన్వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమ వీరులకు జోహార్లు: ఆలపాటి

విశాలాంధ్ర-తెనాలి : క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెనాలిలో 1942లో భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా క్విట్ఇండియా ఉద్యంలో అమరులైన తెనాలి వీరులకు పార్టీ సభ్యులు, అభిమానులతో సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ప్రదర్శనగా రణరంగచౌక్ వెళ్ళి అమరవీరులకు స్మృత్యాంజలి ఘటించారు. ర్యాలీ బోస్‌రోడ్డు, గాంధీచౌక్, మెయిన్‌రోడ్డు మీదుగా రణరంగచౌక్‌కు చేరుకుంది. ఆ ప్రాంగణంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ అమరవీరులు మాదేటి సుబ్బారావు, శ్రీగిరి లింగం, బాస్కరుని లక్ష్మీనారాయణ, తమ్మినేని సుబ్బారావు, గాలి రామకోటయ్య, ప్రయాగ రఘురామయ్య, జాస్తి అప్పయ్య స్థూపాలకు పూలమాలలు వేసి జోహార్లర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సమరవీరుల చరిత్రపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా, ఇండియాన్ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక కాసు శాయమ్మ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో 'స్వాతంత్ర సమరవీరుల చరిత్ర' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ముఖ్య వక్తగా సంగిరెడ్డి హనుమంత రెడ్డి విచ్చేశారు. మొదటి స్వాతంత్ర పోరాటం గురించి, స్వాతంత్రం కోసం పోరాడిన సమరవీరులు, మహనీయుల త్యాగాల గురించి దశల వారీగా విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఏడుకొండలు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు బందగీ సాహెబ్ డిమాండ్ చేశారు. సోమవారం నరసరావుపేట ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆర్డీఓ పి.సరోజినికి తమ సమస్యలు పరిశీలించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం : జీవీ

విశాలాంధ్ర-ఈపూరు: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తారని, రైతులకు అన్నివిధాలా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని కొచ్చర్ల గ్రామంలో రైతులకు వరి విత్తనాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రైతు భరోసా కేంద్రాలు రైతు భక్షక కేంద్రాలుగా మారాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు సేవా కేంద్రాలుగా

తీర్చి దిద్దడం చంద్రబాబుకే సాధ్యమైందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులకు సకాలంలో విత్తనాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కార్యక్రమంలో జనసేన జనసేన ఉమ్మడి జిల్లాల నాయకులు నిశంకర శ్రీనివాసరావు టిడిపి, బిజెపి నాయకులు రాపర్ల జగ్గారావు తిరుమల శెట్టి బాలయ్య అయినాల కోటేశ్వరావు బోడపాటి అంజయ్య, గడిపూడి వేణు, బొల్లా రామకృష్ణ, నర్రా కిషోర్ పాపిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నెల్లూరు శివరామయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జీవీ

కార్పొరేట్ పాఠశాలలలో దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పేద విద్యార్థులు ఉన్నతమైన స్థానాలు అధిరోహించాలని శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని కొచ్చర్ల గ్రామంలో సోమవారం హై స్కూల్‌ను సందర్శించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకుని మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

క్విట్ ఇండియా ఉద్యమానికి శ్రీకారం 'తెనాలి'

విశాలాంధ్ర-తెనాలి : క్విట్ఇండియా ఉద్యమానికి రాష్ట్రంలో శ్రీకారం చుట్టిన ఘనత తెనాలి పట్టణానికే చెందుతుందని ఇతర ప్రాంతాలకు స్ఫూర్తిని కలుగజేసి రాష్ట్రంలో విజృంభిస్తుందని వక్తలు పేర్కొన్నారు. అమర వీరుల దినోత్సవం సందర్భంగా 83 వసంతాల క్విట్ ఇండియా ఉద్యమం కార్య క్రమం సోమవారం తెనాలి రణరంగచౌక్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెనాలి పురపాలక సంఘ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించగా, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న కన్వీనర్‌గా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి ముందు తెనాలి పాతగవర్నమెంటు హాస్టల్ నుండి మహా జ్వాలంగా ర్యాలీ ప్రారంభమైంది. వందలాది ఎన్‌సిసి క్యాండిడెట్స్ జాతీయోద్యమ వేషధారణలతో విద్యార్థులు పట్టణ ప్రజలు జాతీయ పతాకాలను పూని అమర వీరులకు జోహార్లర్పించారు. వారు నినాదాలు పట్టణంలో మార్మోగాయి. ఈ ర్యాలీని తెనాలి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ప్రారంభించారు. రణరంగచౌక్‌లో 7 అమరవీరులకు పూలమాలలు వేసి జోహార్లర్పించారు. అనంతరం వేదిక వద్దకు చేరుకున్నారు. సభకు అధ్యక్షత వహించిన రాధిక మాట్లాడుతూ ఆంగ్లే యులకు దడ పుట్టించిన పోరుగడ్డగా తెనాలి అవతరించిందన్నారు. 7 మంది ప్రాణత్యాగంతో తెగించి సమరభేరి మోగించేలా ప్రజల్లో చైతన్యం నింపిం దని వివరించారు. తెనాలి కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ అమరులైన స్వాత ంత్ర సమర యోధుల జీవిత విశేషాలను, త్యాగాలను వివరించారు. సభలో వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, నాగమణి, వార్డు కౌన్సిలర్లు మాట్లాడారు. స్వాతంత్ర సమరయోధుల తాలూకు బంధువులను ఘనంగా సత్కరించారు. వారితోపాటు సాంస్కృతిక కార్యక్ర మాలలో పాల్గొన్న వారందరికి శాలువాలతో మెమెంటోలతో సన్మానించారు.

రైతులకు సరిపడా ఎరువులు కేటాయించాలి: ఎంపీ

విశాలాంధ్ర-నరసరావుపేట : వ్యవసాయదారితమైన పల్నాడు ప్రాంతంలో రైతుల అవసరాలకు తగ్గట్టుగా, సాగుకు ఇబ్బంది లేకుండా ఎరువులు కేటాయించాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి నీరజా అడిదం ను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు అభ్యర్థించారు. ఈ మేరకు కేంద్ర కార్యదర్శికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు వినతిని పంపించారు. నాగార్జునసాగర్ నుంచి సాగునీటిని విడుదల చేయడం వల్ల ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంటలు అధికంగా వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని, మరో 15 రోజుల తర్వాత వరి, మిర్చి వంటి పంట సాగుకు సన్నద్ధం అవుతున్నారని తెలిపారు. ఈ పంటల సాగుకు డీఏపీ ఎరువులు 2500 మెట్రిక్ టన్నులు మేర అవసరం ఉందని, కావున పల్నాడు జిల్లాకు ఎరువుల శాఖ నుంచి ఒక రేక్ డీఏపీ కేటాయించబడేలా చొరవ చూపాలని కోరారు.

కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

విశాలాంధ్ర-శావల్యాపురం: రోడ్డు దాటుతున్న ద్విచక్రవాహనాన్ని వేగంగా వస్తున్న కారు వెనుక నుండి ఢీకొట్టడంతో ద్విచక్రవాహనదారుడు మృతి చెందిన సంఘటన శావల్యాపురం సమీప హెచ్పీ పెట్రోల్ బంక్ వద్ద సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం పోట్లూరు గ్రామానికి చెందిన గాలి వెంకటేశ్వర్లు(60) వ్యక్తిగత పనుల నిమిత్తం శావల్యాపురానికి వచ్చి స్వగ్రామానికి తిరిగి వెళుతున్న క్రమంలో ఆయిల్ కొట్టించేందుకు ద్విచక్రవాహనాన్ని గ్రామా నికి వెలుపల ఉన్న హెచ్పీ పెట్రోల్ బంక్లోకి మలుపుతున్నాడు. అదే సమయంలో వినుకొండ నుండి గుంటూరు వైపుకు వెళుతున్న కారు వెనుక నుండి వేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ద్విచక్రవాహనం పైనున్న వెంకటేశ్వర్లు రోడ్డుపై పడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రున్ని స్థానికులు నర్సరావుపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ వెంకటేశ్వర్లు మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ లేళ్ళ లోకేశ్వరరావు తన సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఘటనకు సంబందించిన ఆధారాలు నమోదు చేసుకొన్నారు. కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దావా సమన్లు

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
ఐ.ఏ. నెం.107/2023 ఇన్ ఓ.యస్. నెం.34/2022.

బిట్వీన్:
1) వట్టికూటి ప్రదీప్ కుమార్, 2)వట్టికూటి భరత్ కుమార్
...పిటీషనర్లు/వాదులు 1 & 2.

ఎడిరి

వట్టికూటి శ్రీనివాసరావు & 4 వగైరాలు
....రెస్పాండెంట్లు/ప్రతివాదులు.

టు:
2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది: పోలు నిర్మలాదేవి, తండ్రి. వట్టికూటి సుబ్బారావు, సాకిన్: డోర్.నెం.1-8-8, భావనగర్ కాలనీ, పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా.

పై నంబరుగల దావాలో భాగపంపిణీ పరిహారములు కోరుచూ 1 నుండి 5 ప్రతివాదులపై వాదులు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో (1) అన్వార్ భాషా షేక్, (2) షేక్ సూరజ్ బాషాలను 6వ మరియు 7వ ప్రతివాదులుగా చేర్చమని సదరు దావాలో పిటీషను దాఖలుచేయగా ఐ.ఎ.107/2023గా నెంబరు కాబడినది. సదరు ఐ.ఎ.107/2023లో 2వ రెస్పాండెంట్/2వ ప్రతివాదికి శ్రీ కోర్టువారి ద్వారా అనేక పర్యాయములు కోర్టు నోటీసులు పంపినను మీరు 2వ ప్రతివాది గ్రామములో వుండి కూడా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు 2వ ప్రతివాదిపై శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీసెస్/పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని ది.30.8.2024కి వాయిదా వేసినారు. ఆరోజు ఉ॥గం॥10.30ని॥లకు పైకోర్టువారి ఎదుట మీరు స్వయముగా గాని, లేదా న్యాయవాది ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షంలో తీర్మానించబడును.

వాయిదా తేది : 30.08.2024.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

మద్ది మల్లిఖార్జునరావు, వాదుల తరపు న్యాయవాది,
తెనాలి, గుంటూరు జిల్లా, సెల్ : 9849409141.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యు సదస్సులు: తహశీల్దార్

విశాలాంధ్ర - కారంపూడి: భూమి సమస్యల పరిష్కారినికై మండల రెవిన్యు శాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ బి.వి.ఆర్. సిహెచ్ ప్రసాద్ సోమవారం తెలిపారు. రెవిన్యు శాఖకు సంబంధించిన అంశాలైన మ్యూటేషన్లు, ఎల్ఈసి కార్డుల మంజూరు, భూ తగాదాలు, భూ సేకరణ, సెక్షన్ 22ఏ తారుమారు వంటి అంశాలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకే ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ నెల 16నుండి సెప్టెంబర్ 10వరకు మండలంలోని అన్ని గ్రామాలలో సదస్సులు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

జడ్పీటీసీ ఇంటిపై దాడి

విశాలాంధ్ర-పెదకూరపాడు: గారపాడు గ్రామానికి చెందిన వైసిపి జడ్పిటిసి సభ్యులు కంకణాల శరణకుమారి ఇంటిపై తెల్లవారుజామున మూడు గంటలకు టిడిపి నేతలు ఇంట్లో నుంచి బయటికి రావాలంటూ స్వర్ణ కుమారి భర్త శివాజీ బయటికి రావాలని టిడిపి నేతలు హల్చల్ చేశారు. వెంటనే పెదకూరపాడు పోలీసులు సమాచారం ఇవ్వడంతో చొరవ తీసుకొని పోలీసులు స్వర్ణ కుమార్ కుటుంబ సభ్యులకు భద్రత కల్పించారు. ఎస్సై వెంకట్రావు కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం అందరూ కలిసిమెలిసి ఉండాలని, గొడవలకి వెళ్లరాదని గారపాడులో 144 సెక్షన్ అమల్లో ఉందని ఎవరైనా గొడవలకి వెళ్ళినట్లయితే కేసులు బనాయిస్తామని ఆయన హెచ్చరించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India

తెనాలి బ్రాంచి- 05551,
డి.నెం.2-2-9, తాడిబోయిన వారి వీధి,
గాంధీనగర్, తెనాలి. ఫోన్: 9653305551.
E Mail: ubin0805556@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తిపై)

రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **పూర్వము ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెనాలి బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : శ్రీ ఘట్టమనేని వెంకటేశ్వరరావు మరియు ఘట్టమనేని రజని వార్ల** బకాయి సొమ్ము **ది.31-03-2024 నాటికి రూ.22,36,714.43 పై॥ (అక్షరాల ఇరవైరెండు లక్షల ముప్పైఆరు వేల ఏడు వందల పద్నాలుగు రూపాయలు మరియు పైసలు నలభైమూడు మాత్రము) తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.05-04-2024 న డిమాండు నోటీసు జారీచేయడమైనది.**
బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) **తో** అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.09-08-2024 న స్వాధీనం** చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **ది.31-03-2024 నాటికి రూ.22,36,714.43 పై॥ (అక్షరాల ఇరవైరెండు లక్షల ముప్పైఆరు వేల ఏడు వందల పద్నాలుగు రూపాయలు మరియు పైసలు నలభైమూడు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెనాలి బ్రాంచి** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.
సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, తెనాలి మండలం, ఋర్రిపాలెం గ్రామపంచాయతీ, ఋర్రిపాలెం గ్రామము లోని డి.నెం.226/3, డోరు నెం.4-41/2 నందు 193.60 చ॥గ॥ల విస్తీర్ణములోని రెసిడెన్షియల్ భూమి మరియు అందులోని బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి **హద్దులు : తూర్పు :** పర్చూరి శ్రీపతిరావు మరియు పర్చూరి సాంబశివరావు యొక్క ఆస్తి, **దక్షిణం :** ఘట్టమనేని కుమారస్వామి యొక్క ఆస్తి; **పడమర :** పంచాయతీ రోడ్, **ఉత్తరం :** కిలారి కోటయ్య యొక్క ఆస్తి. ఈ హద్దుల మధ్యలో **శ్రీ ఘట్టమనేని వెంకటేశ్వరరావుకు** చెందిన **193.60 చ॥గ॥ల** విస్తీర్ణములోని రెసిడెన్షియల్ బిల్డింగ్ అందులోని సకల సౌకర్యాలు మరియు సదుపాయాలతో మరియు ఫిట్టింగ్స్‌తో గల ఆస్తి.

తేది : 09-08-2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
స్థలం: తెనాలి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెనాలి బ్రాంచి, తెనాలి, గుంటూరు జిల్లా.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India

తెనాలి బ్రాంచి- 05551,
డి.నెం.2-2-9, తాడిబోయిన వారి వీధి,
గాంధీనగర్, తెనాలి. ఫోన్: 9653305551.
E Mail: ubin0805556@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తిపై)

రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **పూర్వము ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెనాలి బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : శ్రీ జొన్నకూటి వీరవెంకట శివకుమార్ మరియు జొన్నకూటి లత కుమారి వార్ల** బకాయి సొమ్ము **ది.31-03-2024 నాటికి రూ.24,75,156.62 పై॥ (అక్షరాల ఇరవైనాలుగు లక్షల డెబ్బైఐదు వేల నూటయాభైఆరు రూపాయలు మరియు పైసలు అరవైరెండు మాత్రము) తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.03-04-2024 న డిమాండు నోటీసు జారీచేయడమైనది.**
బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) **తో** అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.09-08-2024 న స్వాధీనం** చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **ది.31-03-2024 నాటికి రూ.24,75,156.62 పై॥ (అక్షరాల ఇరవైనాలగు లక్షల డెబ్బైఐదు వేల నూటయాభైఆరు రూపాయలు మరియు పైసలు అరవైరెండు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెనాలి బ్రాంచి** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.
సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, తెనాలి సబ్ జిల్లా, తెనాలి మండలం, తెనాలి టౌన్, చెంచుపేట, 1వ వార్డు, 1వ బ్లాక్, టి.యస్.నెం.12/7 మరియు 12/1, డి.నెం.142/2 నందు మొత్తం 2320.9 చ॥గ॥ల విస్తీర్ణముగల భూమి అందులోని విజయ సాయి రెసిడెన్సీ లో 1వ అంతస్తులో 960 చ॥అ॥ల కార్ పెట్ ఏరియా విస్తీర్ణములో ఫ్లాట్ నెం.107కు చెందిన రెసిడెన్షియల్ ఫ్లాట్‌కు అవిభాజ్యపు భాగమైన 39.00 చ॥గ॥లు లేదా 32.60 చ॥మీ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. ఫ్లాట్‌కు హద్దులు : తూర్పు : ఉమ్మడి వరండా, **దక్షిణం :** శూన్యాకాశము; **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము. ఈ హద్దుల మధ్యలో **శ్రీ జొన్నకూటి వీరవెంకట శివకుమార్‌కు చెందిన విజయ సాయి రెసిడెన్సీ 1వ అంతస్థులోని 960 చ॥అ॥ల కార్ పెట్ ఏరియా విస్తీర్ణములో ఫ్లాట్ నెం.107 ఆస్తి.**

తేది : 09-08-2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
స్థలం: తెనాలి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెనాలి బ్రాంచి, తెనాలి, గుంటూరు జిల్లా.

పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏఐఎస్ఎఫ్ ఏర్పాటు: ఆర్వీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని పూర్వ ఏఐఎస్ఎఫ్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది ఆర్ వెంకటేశ్వరరావు (ఆర్వీ) అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఆర్వీ ఏఐఎస్ఎఫ్ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్‌కు భారతదేశంలో ఘనమైన పోరాట చరిత్ర ఉందన్నారు. స్వాతంత్ర్యం రాకపూర్వమే ఉత్తర ప్రదేశ్లోని లక్నో నగరంలో 1936 ఆగస్టు 12 న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని వెల్లడించారు.

"చదువుతూ పోరాడు.. పోరాడి సాధించు.." నినాదాలతో విద్యార్థులకు మరింత చేరువ అవుతుందని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను చీల్చిచెండాడుతూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ సమస్యల సాధన కోసం విశేషంగా కృషిచేసిన ఘనత ఏఐఎస్ఎఫ్‌కే దక్కుతుందన్నారు. విద్యార్థి సంఘ నాయకులకు హేతుబద్ధ విధానం, సామాజిక స్పృహ ఉండాలని, శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్చార్జి కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, నాయుడు శివకుమార్, చౌటుపల్లి నాగేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ ఇన్చార్జి బి.భగత్‌సింగ్, ఏఐఎస్ఎఫ్ ఏరియా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు, కార్యదర్శి తలాని డావి, నాయకులు ఎం సాయినాయక్, మధు, లోకేష్ నాయక్, పి గోపి, సాహిత్, జాన్‌వెస్లీ, మంజుల, గౌతమి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పని సర్దుబాటులో ఉన్న అసంబద్ధాలను తొలగించాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వర్క్ అడ్జెస్ట్‌మెంట్ జీఓ 117 ప్రకారం కాకుండా 2020లో విడుదల చేసిన జీఓ 53 ప్రకారం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.పెదబాబు, డీకే సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. రేషనలైజేషన్ చేసేటప్పుడు క్యాడర్ సీనియారిటీని లెక్కించేటప్పుడు పాసల్ నెంబర్ లేదా ర్యాంకును పరిగణలోకి తీసుకోవాలన్నారు. విద్యా సంవత్సరం మధ్యలో పదవీ విరమణ పొందే ఉపాధ్యాయులకు, మెడికల్ లీవ్‌లో ఉన్నవారు సర్ప్లస్‌లో ఉంటే వారిని మినహాయించాలని అన్నారు. అంతర్ జిల్లా బదిలీలలో భాగంగా జిల్లాకు వచ్చిన రోజును జాయినింగ్ తేదీగా పరిగణించాలని, ఎయిడెడ్ పాఠశాల నుంచి బదిలీ అయ్యి మేనేజ్‌మెంట్ మారినప్పుడు ఆ రోజున ప్రాతిపదిక తీసుకోవాలన్నారు. పని సర్దుబాటును మండల స్థాయిలో మాన్యువల్‌గా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అవసరాన్ని బట్టి మాత్రమే మిగులుగా నిర్ణయించి పని సర్దుబాటు ప్రక్రియ చేయాలన్నారు. పలు సర్దుబాటు ప్రక్రియలో సీనియర్‌కు విల్లింగ్‌కు అవకాశం కల్పించాలన్నారు. ఆయా అంశాలను ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదించిన తర్వాత మాత్రమే వర్క్ అడ్జెస్ట్‌మెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

డ్రగ్స్ రహిత దేశానికి కృషి

విశాలాంధ్ర-పెదనందిపాడు : డ్రగ్స్ రహిత దేశానికి తమ వంతు కృషి చేస్తామని స్థానిక పీఏఎస్ కళాశాల విద్యార్థులు సోమవారం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వీర రాఘవయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖవారి ఆదేశాల మేరకు డ్రగ్స్, టొబాకో ప్రొడక్ట్స్‌కు దూరంగా ఉండి, ప్రజలకు వాటి దుష్ప్రభావంపై అవగాహన కల్పిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జ్ డాక్టర్ పాతూరి శ్రీనివాసరావు, విద్యార్థులకు స్కిల్ డెవలప్‌పై శిక్షణ ఇస్తున్న గోవింద్, గాయత్రి కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : అంజిరెడ్డి నగర్‌లోని ఎంపీయూపీ ప్రభుత్వ పాఠశాలలో పెరికే బాబు ఆధ్వర్యంలో సోమవారం 50 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ప్యాడ్‌లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, వి.రాజు, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

వార్షిక కార్యాచరణ ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర-దుర్గి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జీ ఎంపీడీఓ జి.లక్ష్మీ నారాయణ గుప్తా అధ్యక్షతన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, క్లాప్ మిత్రలకు రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామ పంచాయతీలో 2024-25 వార్షిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆయన శిక్షణ కార్యక్రమంలో సర్పంచులు, కార్యదర్శులకు సూచించారు. ఈ శిక్షణలో ప్రతి గ్రామ పంచాయతీలో స్థానిక పరిపాలన పై పట్టు సాధించేందుకు, గ్రామ స్వరాజ్యపు కలను సాకారం చేసేందుకు అవసరమైన అంశాలపై, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ ద్వారా ఆదాయం పెంచుకొనేలా కార్యాచరణ, గ్రామ పంచాయతీ విధులు, బాధ్యతలు, అభివృద్ధి ప్రణాళికలు, 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, పీఆర్-ఒన్ యాప్, విద్యుత్ పొదుపు నివారణ వంటి అంశాలపై రిసోర్స్ పర్సన్ వెంకటరెడ్డి, మున్సీర్ శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు పి.శివప్రసాద్ ఉన్నారు.

టీడీపీ మైనార్టీ నేతపై దాడి

విశాలాంధ్ర-దాచేపల్లి: దాచేపల్లి గ్రామీణ మండలంలోని కేసానపల్లి గ్రామంలో టీడీపీకి చెందిన మైనార్టీ విభాగం నేత పై సోమవారం తెల్లవారుజామున దాడి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తెలుగుదేశానికి చెందిన షేక్ జానయ్య పై వైసీపీ నాయకుడు నెల్లూరి రామారావు దాడి చేసి రాళ్లు, కర్రలతో కొట్టారు. దాంతో తీవ్ర గాయాలైన జానయ్యను మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు. ఈ సంఘటనలో నిందితుడైన నెల్లూరి రామారావు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంధ్యారాణి చెప్పారు.

ఎన్ఐఆర్ఎఫ్‌లో విజ్ఞాన్స్ వర్సిటీకి 72వ ర్యాంకు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ(ఎంహెచ్ఆర్‌డీ) సోమవారం విడుదల చేసిన 2024వ సంవత్సరం ఉన్నతస్థాయి విద్యాసంస్థల ఎన్ఐఆర్ఎఫ్(నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయస్థాయిలో 72వ ర్యాంకు లభించిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజినీరింగ్ విభాగంలో కూడా 91వ ర్యాంకు సాధించినట్లు తెలియజేసారు. టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్‌కమ్స్, ఔట్‌రీచ్ అండ్ ఇంక్లూజివిటీ, పీఆర్ పర్‌సెప్షన్ కేటగిరీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పనితీరును కేంద్రం పరిశీలించి 100 పాయింట్ల స్కోర్ ప్రామాణికంగా ఈ ర్యాంకులను కేటాయించిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ ఏజెన్సీల నుంచి గ్రాంట్లు అందుతాయన్నారు. విజ్ఞాన్‌కు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల ప్రముఖ బహుళ జాతి కంపెనీలు వర్సిటీ విద్యార్థులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయన్నారు. ఎన్ఐఆర్ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఐక్యూఏసీ టీంను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ ప్రత్యేకంగా అభినందించారు.

జీవననైపుణ్యాలపై ముగిసిన శిక్షణ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : వాటర్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ వారు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల వ్యక్తిగత, వృత్తిపరమైన ఎదుగుదల కోసం జీవన నైపుణ్యాలతో కూడిన పేస్ కార్యక్రమాన్ని నేటితో ముగించారు. గత 30 రోజుల నుంచి తుమ్మలపాలెం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, 30 మంది మహిళలు దీనిని సద్వినియోగం చేసుకున్నారని గుంటూరు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సురేష్ అన్నారు.

ముఖ్యఅతిథులుగా పేస్ రచయిత లావిన, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బైజేష్, సంస్థ ప్రతినిధులు సాయి, సునీల్ కుమార్, వేణు, అంగన్‌వాడీ కార్యకర్తలు సీతామహాలక్ష్మి, ఇందిరా పాల్గొన్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలు తమ సామర్థ్యాలను పెంపొందించుకోవడం, సమర్థవంతమైన సమాచార వినిమయం కలిగి ఉండడం, సమస్యలను పరిష్కరించడం, నిర్ణయాలు తీసుకోవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, ఒత్తిడిని ఎదు ర్కోవడం, పంచాయతీ సమావేశంలో క్రియాశీల సభ్యు లుగా ఉండటంతో పాటు ప్రతికూల పరిస్థితుల్లో కూడా గ్రామంలోని ప్రతిఒక్కరికి సమర్థవంతమైన వాష్ అందుబాటులోకి తేవడం శిక్షణ ముఖ్య ఉద్దేశమని అన్నారు.

మౌలిక వసతుల కల్పనపై సర్పంచులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర-నూజెండ్ల: గ్రామాలలోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనపై సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.వీరభద్రాచారి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక మండల కేంద్రంలో గల గ్రామ సచివాలయంలో గ్రామాల సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణా తరగతులను సోమవారం ఎంపీపీ మేడమ్ జయరామిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ సర్పంచులు, కార్యదర్శులు పరిపాలన తగు జాగ్రత్తలు తీసుకుని, ప్రజలకు సేవలందించాలని తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో పంచాయతీ నిర్వహణ, స్వరూప స్వభావం, గ్రామ సభలు, పంచాయతీ ఆదాయం పన్నుల చెల్లింపులు తదితర అంశాలపై ఈఓపిఆర్డి రవికుమార్ వివరించారు.

సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-దాచేపల్లి: గ్రామీణ మండలంలోని పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు మూడు రోజుల పాటు జరుగనున్న శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. మండల పరిషత్ కార్యాలయంలో తొలి రోజు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎస్సార్డీ పరిశీలకులు మోహన్ రావు, ఇన్చార్జి ఎంపీపీ కందుల జాను, ఇన్చార్జి ఎంపీడీవో సాంబశివరావు, ఇన్చార్జి ఈఓపీఆర్డీ నాగేంద్ర రత్నం, శిక్షణ టీఓటీ మంగేశ్వరరావు మాట్లాడారు.

ఘనంగా ఎంపీడీఓ ఆత్మీయ సభ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వర్తించిన దుర్గా ప్రసాద్‌ను కృష్ణా జిల్లాకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పలు గ్రామాల సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు దుర్గా ప్రసాద్‌కు పూలమాల వేసి, శాలువాతో సత్కరిం చారు. ఎంపీడీఓ కార్యా లయ పాలనాధికారి డి.రామ కోటయ్య, సీనియర్ అసిస్టెంట్ రూన్సీ రాణి పాల్గొన్నారు.

తల్లి పాల వారోత్సవాలు

విశాలాంధ్ర-దాచేపల్లి: దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. పలు చోట్ల ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాల్లో పీహెచ్‌సీ పర్యవేక్షణాధికారి లక్ష్మయ్య, అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణాధికారి శ్రీలక్ష్మి, ఏఎన్ఎం సైదాబీ, అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు సుమతీ, మల్లీశ్వరి, నాగేంద్ర, అనురాధ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరి మృతి



విశాలాంధ్ర-రెంటచింతల: మాచర్ల నుంచి గుంటూరు వెళ్తున్న ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాలువాయి జంక్షన్ సమీపంలో సోమవారం జరిగింది. ఎస్సై అంజనేయులు వివరాలిలా వున్నాయి. మంచికల్లు గ్రామానికి చెందిన దేరంగుల రమేష్ (32) ద్విచక్రవాహనంపై పాలువాయిలో బంధువుల ఇంటికెళ్లి వస్తుండగా జంక్షన్ సమీపంలో ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈయన తాపీ మేస్త్రీగా పనిచేస్తుంటాడు. ఈయనకు భార్య వెంకట లక్ష్మీ ఇద్దరు సంతానం. ఘటన జరగ్గానే డ్రైవర్ రవీంద్రబాబు పరారయ్యాడు. భార్య వెంకట లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

CHANGE OF NAME

I, ANIL KUMAR SIMRAN (Old Name), W/o. SRIPAL BAGRECHA, Resident of H.No. 22-2-98/1, Near Indian Bank, Chowtra, Guntur - 522003, Guntur District, Andhra Pradesh. I have changed my name as SIMRAN JAIN (New Name) W/o. SRIPAL BAGRECHA. Hereafter my name is known as SIMRAN JAIN (New Name) W/o. SRIPAL BAGRECHA.

CHANGE OF NAME

I, KALLAM SANKAR REDDY (Old Name), S/o. KALLAM NAGIREDDY, Resident of Door No.3-661/1, Undavalli Village, Tadepalli Mandal, Guntur District - 522501, Andhra Pradesh. I have changed my name as KALLAM SANKARA REDDY (New Name) S/o. KALLAM NAGIREDDY. Hereafter my name is known as KALLAM SANKARA REDDY (New Name) S/o. KALLAM NAGIREDDY.

IN THE HON'BLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT: VISAKHAPATNAM

C.C.2181/2023

Between:

Karagana Venkata Rao ...Complainant

And

Sri Upputuri Srikanth ..Accused

NOTICE

To,

Accused:

Sri Upputuri Srikanth, S/o. Sivaramakrishna, Hindu, aged 35 years, R/at D.No.4-49, East Bazar, Jonnalagadda, Guntur District-522601.

Please take notice that the above the above named Complainant filed the above C.C. 2181/2023 for the offence under Section 138 punishable under Section 142 of Negotiable Instruments Act., against you and the same is stands posted to 29-08-2024 for your appearance either in person or through a pleader on the above said date at 10:30 A.M. to answer all material questions failing which Non-bailable warrant will be issued against you.

(By Order of the Hon'ble Court)

B.K. NAIDU

Advocate, Visakhapatnam

Cell: 98480 77747

మా భూములకు పట్టాలివ్వండి: రైతులు

విశాలాంధ్ర – కారంపూడి: 13 కుటుంబాల రైతులు 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలంటూ ప్రజా సమస్య పరిష్కార వేదికలో సోమవారం తహశీల్దార్ బి.వి.ఆర్. సిహెచ్ ప్రసాద్‌కు సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతు కారంపూడి గ్రామం నుండి దుర్గారాముడు తండాకు వెళ్లే దారిలో పిల్లదుకుంట వద్ద 10 ఎకరాల ఎస్‌ఎస్సీ శాఖకు చెందిన మెట్ట భూమి ఉంది. ఈ భూమిని తాతతండ్రుల నుండి సాగు చేసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన 5 ఎకరాల భూమిని తాము సాగు చేసుకుంటున్న 10 ఎకరాల నుండి తీసుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన 5 ఎకరాల భూమికి డికె పట్టాలు ఇవ్వాలని, తమకు ఈ భూమి తప్ప మరే యితర భూములు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ చినసుభాని, షేక్ ఫర్వీన్, షేక్ సుభాని, కప్పెర రామస్వామి, జింకల వెంకట కోటేశ్వరరావు, జింకల రమణమ్మ, చందారపు శివనాగేశ్వరరావు, చందారపు రామకృష్ణ పాల్గొన్నారు.

సర్పంచ్, కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర–వినుకొండ: మండల ప్రజా పరిషత్ వినుకొండ కార్యాలయంలో సోమవారం గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం సోమవారం నుండి బుధవారం వరకు అనగా మూడు రోజులు రి ఫ్రెషర్ ట్రైనింగ్ క్లాసులో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో డి.నరసయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు విధులు నిధులు, అధికారాల గురించి తప్పనిసరిగా తెలుసుకుని ఉండాలని అన్నారు. గ్రామాల్లో సర్పంచ్ గ్రామ సభ నిర్వహించడం, అధ్యక్షుడు తప్పనిసరిగా తెలుసుకుని ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మోహన్ చందు, ట్రైనర్ ఉదయ్ కుమారు, సర్పంచులు, కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర–శావల్యాపురం: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినపుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఇన్చార్జి ఎంపీడీవో పొట్టేపాలెం సుగుణ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 15 గ్రామాల సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఇన్చార్జి ఎంపీడీవో సుగుణ మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనపై సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టిని సారించాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్యం మెరుగు పడేలా క్లాప్ మిత్రల ద్వారా ఇంటింటికీ చెత్త సేకరణ నిత్యం జరిగేలా చూడాలన్నారు. కార్యాలయ నిర్వహణాధికారి వాణి, ఏపీవో రామారావు పాల్గొన్నారు.

సర్పంచులు, సెక్రటరీలకు శిక్షణ

విశాలాంధ్ర–అమరావతి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్పంచులకు పంచాయతీ సెక్రటరీలకు శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. పంచాయితీల అభివృద్ధిపై ఎంపీడీఓ వివరణ ఇచ్చారు. ఈఓఆర్డీ జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్పంచులకు, సెక్రటరీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనం జయప్రదం చేయాలి: బూదాల

విశాలాంధ్ర–వినుకొండ: సెప్టెంబర్ 1,2,3. తేదీల్లో విశాఖపట్నంలో ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనం జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు బూదాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక శివయ్య భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో గోడ పత్రికలు సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ ముంబై నగరంలో ఏర్పడిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్య వాదులను దేశ పొలి మేరలు దాటించడానికి జరుగుతున్న స్వాతంత్ర సంగ్రా మానికి ఏఐటీయూసీ నాయకత్వం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా స్వాతంత్ర ఉద్యమంలో ఆలు పెరగని పోరాటం చేసి ఎందరో అమరులయ్యారని అన్నారు. వారి స్ఫూర్తితో నాటినుండి నేటి వరకు ఎన్నో కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి వారికి ఇవ్వవలసిన సమాన పనికి సమాన వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ పని భద్రత కోసం పోరాటం చేస్తున్న సంగం ఏఐటీయూసీ అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాయబారం వందనం, ధూపాటి మార్కు, మల్లికార్జున రావు, ఎస్కే మస్తాన్, దార సాంబయ్య, పిన్నపైన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా కేఎల్‌యూలో ర్యాలీ

విశాలాంధ్ర–తాడేపల్లి : ర్యాగింగ్ వద్దు. స్నేహమే మంచిది అంటూ కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో సోమవారం వ్యాల్యూ ఎడ్యుకేషన్ సెల్, ఉమెన్ ఎంపోర్మెంట్ సెల్, విద్యార్థి సంక్షేమ విభాగాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ర్యాగింగ్ శిక్షార్హమైన నేరమని తెలిపారు. వర్సిటీ ప్రాంగణంలో సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఒక గైడ్, సోదరుల్లా మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ 42 ఏళ్ల చరిత్ర కలిగిన కేఎల్‌యూలో ర్యాగింగ్ అనేది తెలి యకుండా విద్యార్థులు స్నేహపూర్వకమైన వాతా వరణంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. నూతనంగా వర్సిటీలో చేరిన విద్యార్థులు ఈ విషయాలను అవగాహన చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ఎఫ్ఈడీ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణారెడ్డి, డీన్ సహహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, విద్యార్థి సంక్షేమ విభాగ అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య, డాక్టర్ శ్రీధర్, కార్యక్రమ కో ఆర్డినేటర్, సైకాలజిస్ట్ విజయరత్నం, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ కమిషనర్ 'సాధు నరసింహారెడ్డి'కి పౌర సత్కారం

విశాలాంధ్ర–గుంటూరు వైద్యం : సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి చేస్తున్న సమాజ సేవను గుర్తించిన పౌర సంస్థలు గుంటూరులోని జీఎస్టీ కమిషనర్ హాలులో సోమవారం ఘనంగా సత్కరించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పి. రామచంద్ర రాజు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, మానవత ప్రెసిడెంట్ కొమ్మలపాటి శ్రీనివాసరావు, నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావుతో కూడిన పౌర సంస్థల బృందం సాధు నరసింహారెడ్డికి శాలువా, పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 51 ప్రదేశాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించి 4100 యూనిట్ల రక్తాన్ని సేకరించటం అభినందనీయమని కొనియాడారు. సాధు నరసింహారెడ్డి చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సెంట్రల్ జీఎస్టీ బృందం 4100 రక్తదాతల నుంచి స్వచ్ఛందంగా రక్తం సేకరించి తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం కొరత రాకుండా కృషి చేయడం హర్షణీయమన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు రామచంద్ర రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రక్తం కొరతను తీర్చే మహా యజ్ఞంలో సాధు నరసింహారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని, ప్రతి విద్యా సంస్థ నుండి 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ముందుకు వచ్చి రక్తదాతలుగా మారాలని కోరారు. సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో భాగస్వామ్యం కావటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జీఎస్టీ జాయింట్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ, దేశముఖ్, అధికారులు సీహెచ్ ఈశ్వర్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్డు శాఖా సమావేశం

విశాలాంధ్ర–వినుకొండ: స్థానిక సీపీఐ కార్యాలయం శివయ్య భవన్‌లో వినుకొండ పట్టణం 8వ వార్డు శాఖా సమావేశం సోమవారం జరిగింది. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన, వృద్ధాప్యం, వితంతు, వికలాంగుల పెన్షన్ కోసం గతంలో ఉన్న ప్రభుత్వం, కరెంట్ బిల్లులు, ఇంటి విస్తీర్ణం ఎక్కువ ఉన్నాయని వంక చూపించి అర్హులైన సామాజిక లబ్ధిదారులకు పింఛన్ ఇవ్వటంలో విఫలం చెందిందని, ఇప్పుడు ఏర్పడిన కొత్త ప్రభుత్వం రేషన్, ఆధార్ కార్డు ఆధారంగా సామాజిక పెన్షన్ మంజూరు చేయాలని శాఖా సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సందర్భంగా పార్టీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పార్టీ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ సీపీఐ పట్టణ గ్రామ శాఖ సమావేశాలు ప్రారంభమయ్యాయని, ఈ సమావేశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకొని సమస్యల పరిష్కారం కోసం పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ సభ్యులు కొప్పరపు మల్లికార్జున, పొట్లూరు వెంకటేశ్వర్లు, రాయబారం వందనం, మాచర్ల సారమ్మ, ఎన్.రాజు, రంగమ్మ, సరోజినీ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర–వినుకొండ: పోటాపోటీగా జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గుడ్ షెఫర్డ్ డాక్టర్ ఇన్నారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా జరుగుతున్న 11వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్ 2024 పురుషుల మహిళల పోటీలు ఆదివారంతో ముగిశాయి. నిర్వాహకులు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి నరసింహారెడ్డి వివరాలు వెల్లడించారు. రెండో రోజు మధ్యాహ్నానికి లీగ్ మ్యాచ్‌లతో పాటు క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ పూర్తి చేశారు. అనంతరం ఫైనల్‌లో మొత్తం ఎనిమిది మ్యాచులు నిర్వహించారు. పురుషుల విభాగంలో విజయ నగరంపై అనంతపురం విజయం సాధించింది. నెల్లూరుపై గుంటూరు, విజయనగరంపై నెల్లూరు గెలుపొందాయి. ఫైనల్‌లో అనంతపురం పై గుంటూరు గెలుపొందింది. దీంతో మొదటి స్థానంలో గుంటూరు, రెండో స్థానంలో అనంతపురం, మూడో స్థానంలో నెల్లూరు, నాలుగో స్థానంలో విజయనగరం జట్లు నిలిచాయి. మహిళా విభాగంలో కర్నూలుపై అనంత పురం, గుంటూరు పై విజయనగరం, కర్నూలుపై గుంటూరు విజయం సాధించగా ఫైనల్‌లో అనంతపురం పై విజయనగరం విజయం సాధించింది. దీంతో మొదటి స్థానం విజయనగరం, రెండవ స్థానంలో అనంతపురం, మూడో స్థానంలో గుంటూరు, నాలుగో స్థానంలో కర్నూలు జట్లు నిలిచాయి. వినుకొండ పీడీలు చిరంజీవి, సురేష్, రాధాకృష్ణ, సుబ్బారావులకు కృతజ్ఞతలు తెలిపారు.

మూత్ర వ్యవస్థ సమస్యలపై అవగాహన ఉండాలి

సీనియర్ యూరాలజిస్ట్ డాక్టర్ ఎంవీ సత్యనారాయణ

విశాలాంధ్ర–గుంటూరు వైద్యం : మూత్ర వ్యవస్థ సంబంధిత సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ యూరాలజిస్ట్ డాక్టర్ ఎంవి సత్యనారాయణ గుప్తా హెచ్చరించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ప్రోస్టేట్ గ్రంధి, మూత్ర సంబంధిత వ్యాధులు–చికిత్స విధానాలు'పై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ మన శరీరంలో ఆహారం ద్వారా గానీ..నీటి ద్వారా గానీ ప్రవేశించిన మలినాలను ఫిల్టర్ చేసి మూత్రం ద్వారా బయటకు పంపుటకు మూత్రపిండాలు పని చేస్తాయని అన్నారు. ఈ మూత్రపిండాలు సరిగ్గా పని చేయని ఎడల శరీరంలోని రక్తంలో మలినాలు పెరిగి ఆ మలినాలు కలిగిన రక్తం శరీరంలోని వివిధ అవయవాలకు వెళ్లడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. మనిషికి రెండు మూత్రపిండాలు ఉంటాయని, వాటిలో ఒకటి పూర్తి స్థాయిలో పని చేసినా మనిషి ఆరోగ్యకరంగా జీవించటానికి అవకాశం ఉంటుందన్నారు. అందువల్లే ప్రభుత్వం నిబంధనలు అనుసరించి ఏ వ్యక్తి అయినా ఒక మూత్రపిండాన్ని దానం చేయటానికి అవకాశం ఉందని వివరించారు. మధుమేహం కలిగిన వారిలో ఈ మూత్రపిండాలు శరీరంలోని చక్కెర శాతాన్ని నియంత్రణ చేసి బయటకు మూత్రం ద్వారా పంపే క్రమంలో ఒక్కొక్కసారి మూత్రపిండాలు దెబ్బతింటాయని స్పష్టంచేశారు. మనం తీసుకునే ఆహారం వలన.. తక్కువ ద్రవ పదార్థాలు తీసుకోవడం వలన.. ఎక్కువ సమయం మూత్ర విసర్జన చేయకుండా నియంత్రించడం వలన కిడ్నీల్లో రాళ్లు ఏర్పడుతున్నాయని అన్నారు. ఈ కిడ్నీలో రాళ్లు చిన్న పరిమాణంలో 3 నుంచి 4 మిల్లీ మీటర్ల పరిమాణం ఉన్న రాళ్లు, ఆహార నియమాలు పాటించటం ద్వారా, నీటిని ఎక్కువగా తాగడం ద్వారా, మందులు తీసుకోవడం ద్వారా తొలగించవచ్చన్నారు. కానీ కిడ్నీల్లో ఉన్న రాళ్లు అవి ఉన్న ప్రదేశాన్ని బట్టి కూడా ఒక్కొక్క సందర్భంలో చిన్న రాళ్లు అయినప్పటికీ శస్త్ర చికిత్స చేయాల్సి వస్తుందని తెలిపారు. సాధారణంగా కిడ్నీలో రాళ్లు ఉన్న వ్యక్తులు వంకాయ, టమాట, క్యాబేజ్, క్యాలీఫ్లవర్, పాలకూర, మాంసాహారం, పుట్ట గొడుగులు, ఉప్పు లాంటి పదార్థాలు డాక్టర్ సలహా మేరకు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కొండా శివరామిరెడ్డి, సాయిరాం, వీవీ రావు, కృష్ణయ్య, చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ నిరంతర పోరు: కాసా రాంబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని పల్నాడు జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని సీపీఐ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ కు, డ్రగ్స్, మత్తు పానీయాలకు దూరంగా ఉంటూ ఉత్తమ విద్యార్థులుగా విద్యాభ్యాసం కొనసాగించాలని సూచించారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు తమ పరిధిలోని కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి వైదన వెంకట్, కాసా గోపికృష్ణ, ఆనంద్, వాక్య శీను, సురేష్, సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య పాల్గొన్నారు.

పెనుమల్లికి నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : సీపీఐ సీనియర్ నాయకులు పెనుమల్లి శివ సత్యనారాయణ ఆదివారం రాత్రి మృతి చెందారు. మంగళగిరి పట్టణం లోని కొప్పురావు కాలనీకి చెందిన పెనుమల్లి శివ సత్యనారాయణ తిరుమల తిరుపతి దైవ దర్శనానికి వెళ్లి గత రాత్రి గుండెపోటు రావడం వల్ల మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, బత్తూరి మోహనరావు, గజవల్లి వెంకటకృష్ణ, దొడ్డి ఈశ్వరరావు, తుమ్మ ఆంజనేయులు, గంజి వెంకయ్య, బొడ్డు ఉమామహేశ్వరరావు, నందం సుబ్రహ్మణ్యం, సీపీఎం నాయకులు చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, డొగిపర్తి రామారావు తదితరులు ఉన్నారు.

'కళ్యం'లో మత్తు పదార్థాల రహిత ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు రూరల్ చౌడవరంలోని కళ్యం ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవ పథకం ఆధ్వర్యములో కళాశాలలో ఘనముగా "డ్రగ్స్ రహిత ప్రతిజ్ఞ" కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం ఉమాశంకరరెడ్డి తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్బి రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వలన ఎన్నో జీవితాలు మధ్యలోనే నాశనం అవుతున్నాయి, విద్యార్థులు పొగాకుకు, గుట్కాలకు, డ్రగ్స్‌కు, మత్తు పదార్థాలకు బానిసలూ కాకుండా జాగ్రత్త వహించాలి అని తెలిపారు. ఈ రోజు మనం "నాషా ముక్త్ భారత్ అభియాన్" కింద ప్రతిజ్ఞ చేయడానికి ఐక్యంగా మన సమాజం, కుటుంబం, స్నేహితులు మాత్రమే కాకుండా, మనం కూడా మందు రహితంగా ప్రారంభించడం కోసం డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధి కల్పన అధికారి పి.ఎల్.మాధవరావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ అసోసియేట్ ప్రొఫెసర్ దొరశిల శ్రీనివాసులు పాల్గొన్నారు.

పెరుగుతున్న అతిసార బాధితులు

విశాలాంధ్ర - కారంపూడి: ఒప్పిచర్లలో అతిసార వ్యాధి విజృంభణ కొనసాగుతుంది. సోమవారం అతిసార వ్యాధి ఒక్కరికి సోకింది. వ్యాధిగ్రస్తుడ్ని పిహెచ్‌సిలో వైద్యసేవలు అందిస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారక వేదికను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి స్పష్టం చేశారు. కలెక్టర్, ఎస్పీ అందుబాటులో లేకున్నా ప్రతి గురువారం గుంటూరు కలెక్టరేట్ వద్ద నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో జేసి, అడిషనల్ ఎస్పీ పాల్గొంటారని తెలిపారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని గౌతమ బుద్ధ రోడ్డు వెంబడి ఉన్న అంజుమన్ ఈద్గా హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సబ్ కలెక్టర్ ప్రకాష్ జైన్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మంగళగిరి కమిషనర్ అలిమ్ భాష, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అందుకున్న సమస్యలను నిర్దేశిత గడువులోగా సంబంధిత శాఖల వారిచే పరిష్కరిస్తారని తెలిపారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పురపాల శాఖకు సంబంధించి 52 ఫిర్యాదులు/అర్జీలు అదేవిధంగా ఇతర శాఖలకు సంబంధించి 70 అర్జీలు మొత్తం 122 అర్జీలు జిల్లా కలెక్టర్ స్వయంగా తీసుకోవడం జరిగింది.

జిల్లా అభివృద్ధికి నివేదికలు సిద్ధం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికల్ రూపకల్పనకు నివేదికల సిద్ధం చేయాలని కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో 84 అర్జీలను జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, డీఆర్వో వినాయకం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో దృష్టి సారించాల్సిన అంశాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో ఎటువంటి బాధాకర సంఘటన నలు జరగకుండా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని పనులు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు వారానికి ఒక్కరోజు అనగా శుక్రవారం హాస్టల్లో, రైతు సేవా కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రులు తనిఖీలు చేసి, సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో మీ మాతృ శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్షించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యతోనే అసమానతలు దూరం : డీసీవో పద్మ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సమాజంలో నెలకొని ఉన్న అసమానతలను దూరం చేయాలంటే విద్య ఒక్కటే మార్గమని గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ కే.పద్మజ అన్నారు. స్థానిక సంతోష్ నగర్ గుంటూరు ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్డ్స్ బాలబాట ఉత్తమ బాల ఉపాధ్యాయ అవార్డు ప్రధాన కార్యక్రమానికి పద్మజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని వృత్తులలో ఉత్తమమైనది ఉపాధ్యాయ వృత్తి అని, చదువు అనేది మంచి చెడుల విచక్షణను తెలియజేస్తుందన్నారు. చదువు లేకపోవడం వల్లనే పేదరికం ఎక్కువ అవుతుందన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే చదువుకోవాలన్నారు. కార్డ్స్ సంస్థ బాలబాటల ద్వారా విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతూ, అందుకు ప్రతిఫలంగా నేడు ఉత్తమ బాల ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన వారు తమ సేవలను సమాజానికి ఉపయోగించాలని, బాలబాటల ద్వారా కార్డ్స్ సేవలను విస్తృత పరచాలని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వెడ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.స్వర్ణ లతా దేవి ముఖ్య అతిథికి కార్డ్స్ బాలబాట ఏర్పాటు ఉద్దేశ్యం, లక్ష్యం వివరించారు. ముఖ్యఅతిథి పద్మజ, డాక్టర్ ఎం సులతాదేవి చేతుల మీదుగా ఉత్తమ బాల ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు అవార్డు ప్రధానం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్స్ అమర్ నాథ్, శ్రీనివాస్, నాగేశ్వరావు, సుబ్బారావు, అనిత, బేబీ, ఏసీవోలు పాల్గొన్నారు.

24వ రోజుకు లోకేష్ 'ప్రజాదర్బార్'

విశాలాంధ్ర-తాడేపల్లి : కష్టాల్లో ఉన్నామంటే చాలు.. క్షణం ఆలోచించకుండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. ఉండవల్లిలోని నివాసంలో 24వ రోజు 'ప్రజా దర్బార్'కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తుల తక్షణ పరిష్కారానికి సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. దీంతో తమ కష్టాలు విన్నవించుకునేందుకు ప్రజాదర్బార్‌కు వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరి పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద సోమవారం ఏఐఎస్ఎఫ్ మంగళగిరి పట్టణ అధ్యక్షులు అళ్ళమూడి హనోక్ బాబు పతకాన్ని ఆవిష్కరించారు. ముందుగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మెయిన్ గేటు వద్ద పి.నాసరయ్య, ఏఐఎస్ఎఫ్ పతకాన్ని ఆవిష్కరించారు. 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరి పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు, ఎరైజర్, చాక్మర్లను విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కో కన్వీనర్ మత్తె అభిషేక్, దాసరి అజయ్, పండు, గోపి, మణికంఠ, తదితరులు పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థ, విద్యార్థుల సమస్యలపై పోరాడుతూనే ఉంటామని అన్నారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు.

టీడీపీ నేతకు నివాళి

విశాలాంధ్ర-పెదకాకాని : యాదవపాలెంనకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి, పెదకాకాని గ్రామం 42వ బూత్ కన్వీనర్ దానబోయిన శ్రీనివాస్(47) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సోమవారం శ్రీనివాస్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

చట్టాలపై అవగాహన ఉండాలి: జడ్జి

విశాలాంధ్ర-దుర్గి : విద్యార్థినీలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మాచర్ల అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్. శ్రీనివాస్ కళ్యాణ్ అన్నారు. దుర్గిలోని కస్తూరిబా గాంధీ గిరిజన బాలికల విద్యాలయం నందు సోమవారం సాయంత్రం మాచర్ల మండల న్యాయసేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. 3 లక్షల లోపు సంవత్సర ఆదాయం ఉన్నవారికి ఉచిత న్యాయ సేవలు అందిస్తామన్నారు. పాఠశాలలు, వసతి గృహాల్లో సమస్యలు ఉంటే మండల న్యాయసేవా సంఘానికి రాతపూర్వకంగా తెలియజేస్తే పరిష్కరిస్తామని, ముందుగా ప్రతి ఒక్కరూ చట్టాలు గురించి తెలుసుకోవాలన్నారు. సమాజంలో చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. హక్కులు, బాధ్యతలు గురించి తెలుసుకున్నప్పుడే సమస్యలపై పోరాడవచ్చునని, మేజర్లు కాకుండా బాల్యం వివాహాలు జరిపితే చట్టరీత్యా ఒక లక్ష రూపాయలు జరిమానా, 6 నెలలు జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు జూపల్లి శ్రీనివాసరావు, న్యాయవాది ప్రసాద్, ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి, కోర్టు కానిస్టేబుల్ వెంకయ్య పాల్గొన్నారు.

588.80 అడుగుల వద్ద సాగర్ నీటిమట్టం

18 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద నీరు రావడంతో నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తుంది. దీంతో మొన్నటి వరకు డెడ్ స్టోరేజ్‌లో ఉన్న నీటిమట్టం ఒక్కసారిగా గరిష్ట స్థాయికి చేరుకుంది. కనీసం ఒక్క పంటకు కూడా నీటిని విడుదల చేయలేని పరిస్థితి నుంచి ఒక్కసారిగా ఎగువ ప్రాంతం నుండి లక్షల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు రిజర్వాయర్ కు వచ్చి చేరటంతో దిగువ ప్రాంత రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఎగువ నుండి ఇన్ ఫ్లో 1,87,716 లక్షల క్యూసెక్కులు రాగా, 18 క్రస్టు గేట్లను ఓపెన్ చేసి ఔట్ ఫ్లో 1,87,716 లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ గరిష్ట నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 588.80 అడుగుల వద్ద ఉంది. క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలవుతున్న నీటిని చూసేందుకు భారీగా పర్యాటకులు వస్తున్నారు.